నేటి దినపత్రిక
# సూర్య
17 వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

గురువారం 21 డిసెంబర్ 2023 : పేజీలు 10


## ప్రజా సమస్యలను పరిష్కరించాలి

### -బి.కొత్తకోటలో సాధారణ సర్వసభ్య సమావేశం



**బి.కొత్తకోట, మేజర్ న్యూస్ :** గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని సింగల్ విండో చైర్మన్ తిరుమల అమరనాథ్, ఎంపీపీ లక్ష్మీ నరసమ్మ అన్నారు. బుధవారం బి. కొత్తకోట ఎంపీడీవో కార్యాలయంలో మండల సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండలంలోని పలు శాఖల అధికారులు వారి ప్రగతి నివేదికను చదివి వినిపించారు. అలాగే మండలంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు గ్రామాల్లో మిగతా 2లో

## రాయచోటిలో ఇరు పార్టీల్లోనూ

# టెన్షన్..టెన్షన్!



**అన్నమయ్య ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో రాజకీయాలు రోజురోజుకు మారుతున్న తరుణంలో ప్రస్తుతం పని చేసే ఎమ్మెల్యేలు తమకు సీటు లభిస్తుందా లేదా అన్న కొణంలోవారి ప్రయత్నాలు వారు చేస్తున్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వం ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినప్పటికీ అభివృద్ధి చేయలేదన్న నెపంతో ప్రజల్లో మాత్రం అసమ్మతి పూర్తిస్థాయిలో ఉందన్న విమర్శలు భారీగానే వినవస్తున్నాయి. రాష్ట్రంలో వైసీపీచేపట్టిన సంస్కరణల ఆపరేషన్ సిట్టింగుల్లో ఇప్పటికే బయం పుట్టిస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు జరిగిన తీరును పరిశీలించిన అనంతరం ఏపీలో సీఎం జగన్ ముందస్తు జాగ్రత్తలకు శ్రీకారం చుట్టారు. ఇప్పటిదాకా. వారి వారి నియోజకవర్గాల్లో ప్రజల ఆదరణ సంపాదించుకోలేకపోయిన సిట్టింగ్ ఎమ్మెల్యేలను ముఖ్యమంత్రి పలుదఫాలుగా ఓవైపు హెచ్చరిస్తూ వస్తున్నప్పటికీ గడవ గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా వారిని ప్రజల్లో చొచ్చుకుపోయేలా

**-కేంద్రంలో బీజేపీ ప్రవేశపెట్టిన ముస్లిం వ్యేతిరేక బిల్లులకు అవసరము లేకున్నా బేషరతుగా మద్దతు ఇవ్వడం వలన వైసీపీ తీరుపై ముస్లిం యువతలో వ్యతిరేకత...**

**- చాలా సార్లు రెడ్లను గెలిపించాము ఈ సారి రెడ్లు మనల్ని ఎందుకు గెలిపించ కూడదు ? అన్న డిమాండ్ మొదలయింది.**

**-70 వేల పై చిలుకు ముస్లిం ఓటర్లు ఉన్న నియోజకవర్గం లో కేవలం ఒక్క సారే మాకు అవకాశమిచ్చారు మైనారిటీల ఆవేదన.**

**- వక్ఫ్ ఆస్తులకు అన్యాక్రాంతం చేస్తుందని అవేదన**

**-అధికార పార్టీ వైసీపీలో మొదలైన అలజడి,!**

**-రాయచోటిలో టిడిపి వైసిపి టికెట్‌కోసం ముస్లింల ప్రయత్నమా?**

ప్రోత్సహించినా ఇంకా వెనుకబడిన కొందరిపై సీఎం దృష్టి పెట్టీ నట్లు ఇలా పలు దఫాలుగా నిర్వహించిన ఎమ్మెల్యేల సమావేశంలో చివరగా కొంతమంది ఎమ్మెల్యేలు ఆయా నియోజక వర్గాల్లో వెనుకబడి నట్లు గుర్తించారు. ఆ స్థానాలలో వారికి ప్రత్యామ్నాయంగా కన్వీనర్లను ఏర్పాటు చేసే ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయి. ఇదే సమయంలోనే రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు ఒక్క సారిగా మారిపోవడం,సీఎం ప్రజలే ప్రామాణికం అనడంతో అందరిలోనూ ఆందోళన పుట్టింది. రాష్ట్రంలో అధికార పార్టీ మార్పులు చేర్పులతో సిట్టింగ్ ఎమ్మెల్యేలకు ఇప్పటికే వణుకు పుడుతోంది. మాజీముఖ్యమంత్రి చంద్రబాబు జైలు నుంచి బయటకు రావడం, తెలంగాణలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారం చేపట్టడం వంటి అంశాలు రాష్ట్రంలో వైసీపీని ఆందోళనకు గురిచేసున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం జగన్ తాను తలపెట్టిన 175కు 175 నియోజకవర్గాల లక్ష్యంమేరకు రాష్ట్రంలో కొందరు సిట్టింగులను మార్చి కొత్తము ఖాలను తెరమీదకి తేకపోతే ప్రభుత్వం ఏర్పాటే కాదు వైసిపి ఉండదేమో అని దూరదృష్టి పెట్టీనట్లు తెలుస్తోంది. మార్పే యోచన ఇప్పటికి 50 నియోజకవర్గాలను దాటిందని సమాచారం. జిల్లాలోని కొందరు సిట్టింగుల్లో కూడా భయం....జిల్లాలోని వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యేలలో రాష్ట్ర రాజకీయాలు బయం పుట్టిస్తున్నాయి. కొన్ని రోజుల క్రితం వరకు తమకు కచ్చితంగా సీటువస్తుందని ఆశపడిన వారు కూడా మిగతా 2లో

## 26 నుంచి ఆడదాం ఆంధ్ర క్రీడా పోటీలు

### -కలెక్టర్ గిరీష పిఎస్

**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:** ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ అధికారులకు సూచించారు. బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆడదాం ఆంధ్ర క్రీడా పోటీల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్నమయ్య జిల్లా రాయచోటి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్, జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్‌లు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 26 నుంచి ఫిబ్రవరి 10వరకు రాష్ట్రవ్యాప్తంగా ఆడదాం ఆంధ్ర క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీలకు సంబంధించి ఇప్పటికే క్రీడా సామాగ్రి అన్ని మండలాలలోని సచివాలయాలకు పంపడం జరిగిందన్నారు. ఇందులో ప్రధానంగా గ్రౌండ్ ప్రిపరేషన్ ప్రక్రియను పూర్తిచేసుకోవాలన్నారు. ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు స్వయంగా మైదానాలను పరిశీలించాల న్నారు. ప్రతి సచివాలయం పరిధిలో మిగతా 2లో




## సీఎం పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు

### -కలెక్టర్ వి.విజయ్ రామరాజు

### -గోపవరం సెంచరీ ప్లై నుండి సింహాద్రిపురంలో సీఎం పర్యటించే ప్రాంతాల పరిశీలన

వివరాలు 2లో



# మహిళ మెడలో గొలుసు చోరీ



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** పాల డిపో వద్ద ఒంటరిగా ఉన్న మూగ మహిళ మెడలో గుర్తు తెలియని యువకుడు బంగారు గొలుసు చోరీచేసిన సంఘటన బుధవారం సాయంత్రం మదనపల్లిలో జరిగింది. ఇందుకు సంబంధించి టూ టౌన్ ఎస్ఐ సి వెంకటసుబ్బయ్య కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. పట్టణంలోని నిమ్మనపల్లి సర్కిల్ వద్ద పాల డిపో నిర్వహిస్తున్న మూగ మహిళ లక్ష్మీదేవి (75) సాయంత్రం ఒంటరిగా పాలను కొనుగోలు చేస్తున్నాడని గుర్తించిన గుర్తుతెలియని యువకుడు లక్ష్మీదేవి మెడలో బంగారు గొలుసు లాక్కుని పరారయ్యాడు. బాధితురాలు కేకలు వేస్తున్న స్థానికులు ఎవరు స్పందించకపోవడంతో నిందితుడు తప్పించుకున్నాడు. బంగారు గొలుసు చోరీ స్థానికంగా ఉన్న ఇంతే సీసీ కెమెరాలు నమోదు కావడంతో ఆ దిశగా 2 టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి నిందితుని కోసం తీవ్రంగా గాలిస్తున్నారు. త్వరలోనే దొంగను పట్టుకుంటామని ఎస్సై వెంకటసుబ్బయ్య తెలిపారు.

# సరోగసి ద్వారా పుంగనూరు జాతి కోడె దూడల జననం



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండలం శెట్టిగుంటలో సరోగసి ద్వారా పుంగనూరు జాతి కోడెదూడలే జననం జరుగిందని బుధవారం సెట్టిగుంట గ్రామానికి అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి పుంగనూరు జాతి దూడను చూసి డాక్టర్ ను, రైతును శాలువాతో,పూల బుకేతో సన్మానించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో చింతల దీవి పశుక్షేత్రంలో తయారుచేసిన ఏడు రోజుల వయసున్న ఘనీకృత పుంగనూరు జాతి పిండాన్ని డాక్టర్ ప్రతాప్ శెట్టిగుంట గ్రామంలో హరి అనే రైతుకు చెందిన నాటు ఆవు గర్భములో మార్చి,2,23 న ఉచితంగా ప్రవేశ పెట్టారు. మే 25,2023 వ తేదీన డాక్టర్ అబ్దుల్ అరీఫ్ చూలు నిర్ధారణ చేశారు.తదుపరి ఆవుకు 2500 రూపాయలకు దాణా , ఖనిజ లవణాలను ఉచితంగా అందజేసారు.డిసెంబర్ 17,2023వ తేదీన ఆ పశువు రాత్రి 9:30 గంటలకు మేలు జాతి పుంగనూరు జాతి కోడెదూడకు జన్మనిచ్చింది.దూడ చాలా ఆరోగ్యంగా మంచి జాతి లక్షణాలతో ఉందని రైతు ఆనందాన్ని వ్యక్తపరిచి డాక్టర్కి కృతజ్ఞతలు తెలిపారు. పిండ మార్పిడి విధానం ద్వారా మనకు కావలసిన పశువులని మనము తక్కువ ఖర్చుతో పొందవచ్చని తెలిపారు. డాక్టర్ ప్రతాప్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న డాక్టర్లకి పిండ మార్పిడి విధానము మీద ప్రత్యేక అవగాహన కల్పించి, ఈ కార్యక్రమాన్ని విజయ పథములో తీసుకెళుతున్న సీఈవో ఏపీఎల్ డి ఏ డాక్టర్ శ్రీనివాసరావుకి, ఉపసంచాలకులు డాక్టర్ అబ్దుల్ అరిఫ్ కు పిండోత్పత్తిలో భూమిక పోషించిన డాక్టర్ శ్రీమన్నారాయణ , డాక్టర్ గీతాకు పిండ మార్పిడిలో సహాయపడిన సాంబశివరావుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఆంధ్ర ప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ ముఖ్య నిర్వహణ అధికారి డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలోనే ప్రప్రథమంగా ఘనీకృత పిండ మార్పిడి ద్వారా పుంగనూరు జాతి దూడ జననం మన రాష్ట్రానికే సాధ్యమైందని ఆనందాన్ని వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమం ద్వారా అత్యుత్తమ జాతి లక్షణాలు కలిగిన పశువుల మరియు అంతరించిపోతున్న స్వదేశీ జాతుల యొక్క వృద్ధి అతి తక్కువ సమయంలోనే సాధ్యపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పాలెం కోటరత్నమ్మ చంద్ర సచివాలయం డాక్టర్లు పాడి రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# డిపాజిట్ లపై అన్ని బ్యాంకుల కంటే ఏపీజీబీ అధిక వడ్డీ చెల్లింపు

## -రీజినల్ మేనేజర్ పురుషోత్తమ రెడ్డి

**పులివెందుల మేజర్ న్యూస్:** డిపాజిట్ లపై అన్ని బ్యాంకుల కంటే ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ అధిక వడ్డీ చెల్లిస్తుందని ఆ బ్యాంక్ రీజనల్ మేనేజర్ పురుషోత్తం రెడ్డి పేర్కొన్నారు. పులివెందుల పట్టణంలో మంగళవారం పలు ప్రాంతాలకు వెళ్లి ఏపీజీబీ అందించే అన్ని సౌకర్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగ ధమాకా ఆఫర్ కింద ప్రత్యేక డిపాజిట్ ప్రవేశపెట్టామన్నారు. ఇందులో భాగంగా ప్రగతి కుబేర్ పై డిపాజిట్ పై 444 రోజులకు మహిళ సీనియర్ సిటిజనులకు 7.85 శాతము అలాగే సీనియర్ సిటిజన్లకు 7.80 శాతము చొప్పున వడ్డీ చెల్లిస్తామన్నారు. అన్ని డిపాజిట్ లపై త్రైమాసిక, చక్రవడ్డీ పొందే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా పెట్టుబడి కింద అద్భుతమైన రాబడిని పొందే మరో అవకాశం కూడా ఉందని తెలిపారు. ఆన్లైన్( ఇంటర్నెట్, మొబైల్) బ్యాంకింగ్ ద్వారా కూడా డిపాజిట్ చేసుకునే సౌలభ్యం ఉందన్నారు. తమ బ్యాంకులకు ఏటీఎం సౌకర్యం కూడా ఉందన్నారు. ఈ ఏటీఎం వినియోగించి దేశంలోని ఏ ప్రాంతం నుంచైనా నగదు డ్రా చేసుకోవచ్చున్నారు. డ్వాక్రా రుణాలు, విద్య, వాణిజ్య, వ్యాపార, వ్యవసాయ, గృహ రుణాలు తదితర వాటికి తమ బ్యాంకు విడివిగా రుణాలు అందిస్తుందని తెలిపారు. ఏపీజీబీ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన మరెన్నో ఆకర్షణీయమైన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో డిసిసి బ్యాంక్ జనరల్ మేనేజర్ వీరారెడ్డి, శ్రీవారి ఆలయ పర్సనల్ ఇంచార్జ్ మిట్ట శ్రీహరి, బిఎస్ఎన్ఎల్ విశ్రాంత ఉద్యోగి పుల్లారెడ్డి, ఏపీజీబీ మెయిన్ బ్రాంచ్ సీనియర్ మేనేజర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలను పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి) నెలకొన్న పలు సమస్యలను సభ దృష్టికి తెచ్చారు. ఎంపీడీవో శంకరయ్య మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశానికి గైరహాజరైన అధికారులపై చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో పేర్కొన్నారు. ట్రైనీ డీఎస్పి ప్రశాంత్ మాట్లాడుతూ బి. కొత్తకోట పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపట్టామన్నారు. అలాగే మండలంలో నాటు సారా, పేకాట, కర్ణాటక మద్యం అమ్మకాలపై తమకు ప్రజాప్రతినిధులు సమాచారం అందించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రామచంద్ర, వైస్ ఎంపీపీ ఖాదరవల్లి, మండల ప్రత్యేక ఆహ్వానితులు అరుణ్ కుమార్ రెడ్డి, ఎంఈఓ రెడ్డిశేఖర్, ఏవో థామస్ రాజా, వెలుగు ఏపీఎం మురళి, ఏపీవో మంజుల, పీఆర్ ఏఈ రజిని, హౌసింగ్ ఏఈ లావణ్య, డాక్టర్ జగన్మోహన్ రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు, పంచాయతీ సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు.

# 26 నుంచి ఆడదాం ఆంధ్ర క్రీడా పోటీలు

(మొదటి పేజీ తరువాయి)ప్రతి ఆటకు సంబంధించి కనీసం రెండు జట్లను ఏర్పాటు చేయాలన్నారు. ఈనెల 26న ప్రారంభించే కార్యక్రమానికి సంసిద్ధత కోసం 25న మండల స్థాయి,మున్సిపాలిటీ స్థాయిలో సంబంధిత సిబ్బంది అందరితో సమన్వయ సమావేశం నిర్వహించాలన్నారు. ఎంపీడీఓలు, మునిసిపల్ కమీషనర్లు, నియోజక వర్గ ప్రత్యేక అధికారులు ప్రేక్షకులను మరియు క్రీడాకారులను సమన్వయం చేసి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. యువతలో క్రీడా స్ఫూర్తిని నింపేలా, మారుతున్న జీవన శైలిలోని ఒత్తిడిలను దూరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర ద్వారా గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా క్రికెట్, వాలీబాల్, బాడ్మింటన్, కబడ్డీ, ఖో-ఖో క్రీడలలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని, 15 సంవత్సరాల వయసు నిండి ఆసక్తి కలవారు పోటీలలో పాల్గొనవచ్చునన్నారు.

గ్రామ స్థాయిలో పాల్గొని గెలిచిన వారికి మండల స్థాయిలో, మండల స్థాయిలో గెలిచిన వారికి జిల్లా స్థాయిలో, జిల్లా స్థాయిలో గెలిచిన వారికి రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. కావున అన్నమయ్య జిల్లాలోని క్రీడాకారులందరూ ఈ పోటీలలో పాల్గొని రాష్ట్రస్థాయిలో గెలిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు



**పులివెందుల మేజర్ న్యూస్:** ఈ నెల 23, 24, 25వ తేదీల్లో జిల్లాలో పర్యటించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొనే కార్యక్రమాలకు సంబంధించి ఎన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులను ఆదేశించారు.బుధవారం మధ్యాహ్నం కడప విమానాశ్రయం, గోపవరం సెంచరీ ప్లైపరిశీలన అనంతరం నేరుగా సాయంత్రం సింహాద్రిపురం చేరుకున్న జిల్లా కలెక్టర్.. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన హెలీ ప్యాడ్, ముఖ్యమంత్రి ప్రారంభించనున్న.. టౌన్ జంక్షన్, కమ్యూనిటీ పార్కు, ఎంపిడివో కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ భవనాలను.. జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్, జేసీ గణేష్ కుమార్, పాడా ఓఎస్డీ అనీల్ కుమార్ రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఆర్డీవో వెంకటేశ్వర్లు లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబందిత అధికారులకు పలు సూచనలు జారీ చేశారు.

# రాయచోటిలో ఇరు పార్టీలోను టెన్షన్...టెన్షన్,!

(మొదటి పేజీ తరువాయి)ప్రస్తుతం ఆ నమ్మకాన్ని గట్టిగా వ్యక్తం చేయలేకపోతున్నారనే విమర్శలు ఉన్నాయి. దీంతో ఎవరికి వారుగా కలవరపడుతూ తమపై జరిగిన సర్వేలను వేసుకుంటున్నారు. ఇదే సందర్భంలో సీఎం జగన్ ఆయా నియోజకవర్గాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పై ప్రజలు వ్యక్తం చేసే సంతృప్తిని బట్టి సీట్లు కేటాయిస్తామని అటువంటి సంతృప్తి నివేదిక రాని నియోజకవర్గాల్లో ఎవరి రెక మండేషన్ లేకుండా సిట్టింగులను మార్చి కొత్త వారికి అవకాశం ఇస్తామని స్పష్టం చేయడంతో ఏం చేయాలో దిక్కు తెలియని కొందరు సిట్టింగులు ఎవరికి వారుగా తమను తాము పునః సమీక్షించుకుంటున్నారు. ఇదిలా ఉండగా అవసరం మేరకు సిట్టింగ్ ఎంపీలను కొన్నిచోట్ల ఎమ్మెల్యేలుగాను, కొందరు ఎమ్మెల్యేలను ఎంపీలుగాను కూడా మార్చే అవకాశాలు ఉన్నాయని సీఎం జగన్ స్పష్టం చేయడంతోఆ ప్రభావం అన్నమయ్య జిల్లా పై కూడా పడే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. రాష్ట్ర రాజకీయ పరిణామాల్లో 2024 ఎన్నికల్లో అధికారం చేపట్టడమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ జనసేన రెండు కలిసి వైసీపీపై పోటీ చేసి అధికారాన్ని చేజిక్కించుకోవాలనే దిశగా అడుగులు వేస్తున్నాయి. ఈ పరిణామాలకు దీటుగా వైసీపీ కూడా గెలుపు గుర్రాలను అన్వేషించి నియోజక వర్గాల్లో బరిలో దించే ప్రయత్నాలను ప్రారంభించింది. ఇలా చేర్పులు మార్పులు ఆపరేషన్లు ఇప్పటికే కొందరు సిట్టింగుల స్థానంలో ప్రత్యామ్నాయ నాయకులను ప్రకటించడంతో రాష్ట్రంలో ఇప్పటికే కొన్నిచోట్ల వైసీపీ నేతల వలసలు ప్రారంభమయ్యాయి. వారు ప్రతిపక్ష టిడిపిలో చేరడానికి వారి వారి ప్రయత్నాలు చేసుకుంటు న్నారు. ఈ నేపథ్యంలో అన్నమయ్య జిల్లాలో కూడా పలువురు సిట్టింగులకు టికెట్ లేకుండా పోయే అవకాశాలు ఉండడంతో ఒక్కసారిగా వారిలో అలజడి ప్రారంభమైంది 2024 ఎన్నికలు ఎంపీలు ఎమ్మెల్యేలలో కొందరు వారు వీరు వీరు వారు అయ్యే అవకాశాలు ఉన్నాయని తాజా పరిస్థితులు వెల్లడిస్తున్నాయి. ఈ పరిణామం అన్నమయ్య జిల్లాలో కూడా ఉండే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. జిల్లాలోని ఓ ఎమ్మెల్యేని ఎంపీ స్థానానికి పరిశీలిస్తుండగా ఒక ముఖ్య నేత ఎమ్మెల్యేగా పోటీ చేసి రాష్ట్ర క్యాబినెట్లో మంత్రి కావాలని ఆలోచన చేస్తున్నట్టు సమాచారం. అన్నమయ్య జిల్లాలో 2024 ఎన్నికల్లో మారనున్న రాజకీయ సమీకరణ నేపథ్యంలో కీలకమైన చోట్ల పెద్దిరెడ్డి కుటుంబం బరిలో దిగి రాష్ట్రంలో మళ్లీ జగన్ సీఎం అయ్యే విధంగా ఎమ్మెల్యే స్థానాలను భర్తీ చేయడానికి సంసిద్ధపడే అవకాశాలు ఉన్నట్లు కూడా విశ్లేషకులు భావిస్తున్నారు. ఇదే జరిగితే పలు నియోజక వర్గాల్లో సిట్టింగులకు స్థానచలనం తప్పదనే అభిప్రా యాలు వినిపిస్తున్నాయి. ప్రజలే ప్రామాణికం.. ఆనడంతో వణుకుఎమ్మెల్యేల పనితీరుకు ప్రజాభిప్రా యమే ప్రామాణికమని ముఖ్యమంత్రి జగన్ పదే పదే చెబుతూ. ఉండడంతో కొందరు సిట్టింగుల్లో వణుకు పుడుతోంది. ప్రజామోదం లేని నాయకులకు రాబోయే ఎన్నికల్లో సీట్లు కచ్చితంగా ఉండబోవని స్పష్టం చేయడంతో పలువురు సిట్టింగులు ఆందోళన చెందుతున్నారు. గత ఏడాదికిపైగా రాష్ట్రంలో అమలవుతున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇప్పటికే ఎమ్మెల్యేలు నియోజకవర్గం లోని ప్రతి గ్రామాన్ని చుట్టి ఉన్నారు. మరికొందరు ఎమ్మెల్యేలు ఇప్పటికే రెండు రౌండ్లు వేశారు. ఈ విషయంలో నిత్యము ప్రజలతో సంబంధాలు కలిగి వారి యోగక్షేమాలను పరిశీలిస్తూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా వెళ్లే ఎమ్మెల్యేలు క వాడా అన్నమయ్య జిల్లాలో ఉన్నారు. అటువంటి వారికి ఆయా నియోజకవర్గాల్లో వండిగా ప్రజాదరణ కనిపిస్తోంది. మరికొందరు ఎమ్మెల్యేలు నియోజక వర్గాలకు చుట్టపు చూపుగా.. హాజరయ్యామంటే హాజరయ్యామంటూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మొక్కుబడిగా చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఆటువంటి వారిపై ప్రజలు కూడా మంచి అభిప్రాయం వ్యక్తం చేయడం లేదని విమర్శలు ఉన్నాయి. ఈ అంశాలన్నీ పలు సర్వేల ద్వారా ఇప్పటికే తేటతెలమయ్యాయి. ఆ సర్వేల నివేదికల ఆధారంగా సీఎం జగన్ వెనుకబడిన ఎమ్మెల్యేలను హెచ్చరిస్తూ వస్తున్నారు. ఇక రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారడంతో ఎటువంటి పరిస్థితుల్లోనూ ప్రజామోదం లేని ఎమ్మెల్యేలను నిక్కచ్చిగా పక్కనపెట్టి ఆ స్థానాల్లో గెలుపు గెలుపు గుర్రాలను రంగంలోకి డించాలని నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది. ఇలా అధికార పార్టీ చేపట్టిన చేర్పులు మార్పులు సంస్కరణలు పలువురి సిట్టింగుల్లో భయం మొదలైంది.రాయచోటి లో టిడిపి టికెట్ కోసం ముస్లిం మైనార్టీలు ప్రయత్నాలు ...రాయచోటి నియోజకవర్గం కు టిడిపి టికెట్ కోసం కొందరు మైనారిటీ పెద్దలు ఇప్పటికే అధిష్టానం వరకు తేసుకెలినట్లు తెలుస్తోంది.ఎందుకంటే రాయచోటి నియోజకవర్గం లో రాయచోటి వైసీపీకి కంచుకోట ఉండడంతో ముస్లిం మైనార్టీలు గత నాలుగు సార్లు గా ఒకే పార్టీ కి మద్దతు ఇవ్వడంతో పాటు మారిన మైనార్టీల ప్రకారం మైనార్టీలలో ఎవరో ఒకరు ఏదో ఒక పార్టీకి టికెట్ తెచ్చుకున్నట్లైతే ముస్లింలు రాయచోటిలో ఎమ్మెల్యేగా ఎందుకు పోటీ చేయకూడదనే దృఢ సంకల్పం వారిలో గట్టిగా నాటుక పోవడంతో వారు కూడా ఏ పార్టీలోనైనా టికెట్ తెచ్చుకొని తాము రాయచోటిలో పోటీ చేయాలనే భావనతో ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా రాయచోటి నియోజకవర్గం లో కేవలం ఒక రాయచోటి పట్టణం లోనే మైనారిటీ ఓట్లు అధిక శాతంలో ఉండడం తో ఈ సారి వారి ఓట్లు వైసిపికి వస్తాయా రావా అన్న సందిగ్ధంలో పార్టీ ముఖ్య నేతలు ఆలోచనల్లో పడ్డారు. ఏది ఏమైనా రాష్ట్రంలో టిడిపి వైఎస్ఆర్సిపి టికెట్ల కేటాయింపు వరకు వేచి చూడాల్సిందే..

# దద్దరిల్లిన రైతుల పోరుబాట

పాలకుల నిర్లక్ష్యం కనిపిస్తోంది - కరువు ప్రాంతంగా ప్రకటించాలి - సాయినాథ్ శర్మ ఆధ్వర్యంలో సాగిన ర్యాలీ





**చెన్నూరు మేజర్ న్యూస్:** ఈ ఏడాది వర్షాలు లేవు వ్యవసాయాన్ని నమ్ముకొని దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నా రైతాంగాన్ని ఆదుకోవాలని నియోజకవర్గాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని ప్రజా నాయకుడు నిరుపేదల సేవకుడు తెలుగు నాడు ప్రజాసేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు కాశీభట్ల సత్య సాయినాధ శర్మ ఆధ్వర్యంలో బుధవారం చెన్నూర్ మండలంలో రైతుల పోరుబాట ప్రదర్శన నిర్వహించారు. భారీగా తరలివచ్చిన రైతులు కూలీలతో కలిసి రామాలయం నుంచి సాగిన ర్యాలీ తహశిల్దార్ కార్యాలయం వద్ద వెళ్లి అక్కడ వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా చెన్నూరు పాత బస్టాండ్ సెంటర్లో రైతును ఉద్దేశించి సాయినాథ్ శర్మ మాట్లాడుతూ రైతుల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరి విడనాడి కరువు ప్రాంతంగా ప్రకటించి రైతులను ఆదుకోవా లన్నారు. సకాలంలో వర్షాలు కురువకపోవడంతో రైతులు పంటలు సాగు చేయలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పాడి పంటలకు సస్యశ్యామలానికి పేరుగాంచిన చెన్నూరు మండల రైతులకు సరైన సాగు నీటి సౌకర్యం లేకపోవడంతో రైతులు బీడు భూములుగా ఉంచుకోవాల్సి వస్తోంద న్నారు. ఈ ఏడాది కేసి కెనాల్ కు రెండు నెలలు మాత్రమే సాగునీటిని వదిలి డిసెంబర్ 15వ తేదీన నీటి విడుదలను ఆపివేశారన్నారు. పక్కనే పెన్నా నది ఉన్న ఎకరాకు కూడా సాగునీరు అందకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు, పెన్నా నది నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటిని కేసి కాలువకు మలిస్తే రైతులు ఏడాదికి రెండు పంటలు సాగు చేసుకోవచ్చున్నారు, అలాగే కొండపేట చెరువు నిండుతుందన్నారు. వాటర్ గండి వద్ద పెన్నా నదిపై చిన్న తరహా నీటి ఆనకట్ట ఏర్పాటు చేస్తే చెన్నూరు, కడప ప్రాంతాలలో భూగర్భ జలాలు బాగా పెరిగి తాగునీరుసాగునీటికిఇబ్బందిలేకుండా ఉంటుంద



న్నారు. చెన్నూరు షుగర్ ఫ్యాక్టరీ మూతపడడంతో అక్కడ పనిచేసే దినసరి వేతన ఉద్యోగులకు ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందన్నారు. కరువుతో అల్లాడుతున్న రైతన్నలను తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ దేశానికి వెన్నుముక లాంటి రైతాంగాన్ని విస్మరిస్తే ప్రభుత్వా లకు పుట్టగతులు ఉండవు అన్నారు. వ్యవసాయాన్ని నమ్ముకుని జీవనం సాగిస్తున్న రైతాంగం పరిస్థితి మరింత అద్వానంగా ఉంద న్నారు. రైతు బాగుంటేనే దేశం కూడా బాగుం టుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు నాడురైతుసేవాసమితి నాయకులు దౌలాత ౕపురం జనార్దన్ రెడ్డి, రామనపల్లె శివరామమూర్తి రెడ్డి, రాజారెడ్డి ,భాస్కర్ రెడ్డి చాల్ల మాధవరెడ్డి ,బుడ్డాయి పల్లె సుధాకర్ రెడ్డి, రైతు సంఘం నాయకులు కల్లూరు జనార్దన్ రెడ్డి, ఎంపీటీసీ ఆచారి నాగరాజా, అడవి చర్ల సర్పంచ్ నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ సుధాకర్, రామకృష్ణ యాదవ్,చెరువుకృష్ణారెడ్డి, సికె దిన్నె విజయకుమార్, హరిరామయ్య పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

# భిక్షాటన చేస్తూ అంగన్వాడీల వినూత్న నిరసన




**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ :** రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గత ఎనిమిది రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు బుధవారం మండల కేంద్రమైన లక్కిరెడ్డిపల్లి లో భిక్షాటన చేశారు.ప్రధాన వీధుల్లో దుకాణాల వద్దకు వెళ్లి భిక్షాటన చేస్తూ తమ నిరసన వ్యక్తం చేశారు. ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ సిద్దిగాల్ల శ్రీనివాసులు లక్కిరెడ్డిపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు సుకుమారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.డిమాండ్ల సాధన కోసం సమ్మె చేపట్టిన అంగన్వాడీలు మంగళవారం వినూత్న రీతిలో నిరసన చేపట్టారు.పలు ప్రభుత్వ కార్యాలయాల్లోనూ,గ్రామపురవీధుల్లోనూ పర్యటించి జోలి పట్టి భిక్షాటన చేపట్టారు.వీరికి ఉద్యోగులు, గ్రామస్థుల మద్దతు లభించింది.ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ సిద్దిగాల్ల శ్రీనివాసులు మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు.పాదయాత్రలో అంగ న్వాడీలు సమస్యలు పరిశీలిస్తామన్న ముఖ్యమంత్రి జీతాలు పెంచేది లేదు అని అనడం చాలా దారుణం అన్నారు.వచ్చే ఎన్నికల్లో అంగన్వాడీలు ఓట్లు అవసరమని ఇది గుర్తుంచుకోని ముఖ్యమంత్రి వేతనాలు పెంచాలనీ ఆయన డిమాండ్ చేశారు. మూడు రోడ్ల కూడలిలో అంగన్వాడీలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభావతి,శిరీష,శ్రీవాణి, నాగలక్ష్మి ,నాగవేణి,లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు



## భిక్షాటనతో అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు..

**తంబళ్లపల్లె, మేజర్న్యూస్ :** తంబళ్లపల్లె మండల కేంద్రంలో బుధవారం అంగ న్వాడి కార్యకర్తలు ఆయాలు తమ వేతనాలను పెంచాలని కోరుతూ మండల కేంద్రంలోని మూడు రోడ్ల కూడలిలో మానవహారం పాటిస్తూ, దుకాణాల వద్ద, నివాస గృహాల వద్దకు వెళ్లి బిక్షాటన చేస్తూ ప్రభుత్వం తన పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని, అంగన్వాడి కార్యకర్తల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించాలని ఈ సందర్భంగా వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్ర మంలో అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.



## కారు ద్విచక్ర వాహనం ఢీ : ఒకరు మృతి మహిళకు తీవ్ర గాయాలు



**కె.వి.పల్లి మేజర్ న్యూస్ :** ద్విచక్ర వాహనం కారు ఢీకొన్న సంఘటనలో ద్విచక్ర వాహనదారుడు మృతిచెందగా మహిళకు తీవ్ర గాయాలు అయిన సంఘటన కె.వి పల్లి మండలం చింతమాకులపల్లి వద్ద బుధవారం జరిగింది. కె.వి పల్లి మండలం బసన్న గారి పల్లికి చెందిన సిద్దయ్య 56 తన భార్యతో ద్విచక్ర వాహనంలో పీలేరు నుండి బసన్న గారి పల్లికి వెళుతుండగా సుండుపల్లి నుండి పీలేరుకువస్తున్నకారుద్విచక్రవాహనం గర్నిమిట్ట గ్రామపంచాయతీ చింతమాకుల పల్లి వద్ద ఢీకొనగా ద్విచక్ర వాహనంలో వెళ్తున్న బసన్న గారి పల్లికి చెందిన సిద్దయ్య సంఘటనా స్థలంలో మృతి చెందగా భార్య తీవ్ర గాయాలు కాగా పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం తిరుపతికితరలించికేసునమోదు చేసి విచారణ చేస్తున్నట్టు ఎస్సై లోకేష్ తెలిపారు.

# ఆర్థిక సహాయం



**ప్రొద్దుటూరు , మేజర్న్యూస్ :** వల్లూరు గ్రామానికి చెందిన బీబీ జాన్ కుమారుడు 1స!. కంటికి సంబంధించిన ట్రాబి క్యూలాక్టమి అనే వ్యాధితో బాధపడుతూ ఆ బాలుని కంటి ఆపరేషన్ కొరకు 50వేల రూపాయలు అవసరమని వారు పేదవారు కావడంతో దాతల సహకారం కోరడం జరిగి నది. ఈ విషయం ప్రొద్దుటూరు పట్టణంలోని ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు బైసాని సత్యనారాయణకు తన తోటి స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు విష్ణువర్ధన్, విజయ్ కుమార్ ద్వారా తెలియజేయడం జరిగింది. ఈ విషయాన్ని సత్యనారాయణ తన చిన్ననాటి మిత్రుడు ముత్యాలపాటి విశ్వనాథ్ కు తెలియజేయడంతో అందుకు స్పందించిన ఆయన ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ తరపున ఆ బాలుని చికిత్స కోసం అవసరమైన 50వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగినది. ఈ రోజు ఆ మొత్తాన్ని వల్లూరులోని వారి కుటుంబ సభ్యులకు చెక్కు రూపంలో వారికి అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో. ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు సత్యనారాయణ మరియు మీ కోసం స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు విష్ణువర్ధన్ పాల్గొని సహాయం అందించిన దాతకు ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ తరపున మరియు బాధిత కుటుంబ సభ్యుల తరుపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది.

## విద్యకు వైసీపీ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** విద్యకు వైసీపీ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలోని14వవార్డుశ్రీనివాసనగర్‌లో48లక్షల రూపాయలతో నూత నంగా నిర్మించిన ఉర్దూ స్కూల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యకు గతంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వనంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. నాడు నేడు ద్వారా విద్యాలయాల అభివృద్ధి, ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశం, అమ్మబడి ద్వారా బడి ఈడుపిల్లలనువిద్యకుదూరం కాకుండా చేసిందని వివరించారు. మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, వార్డు కౌన్సిలర్ జిలాన్ భాషా, ప్రొద్దుటూరుపట్టణఅధ్యక్షుడుకామిశెట్టిబాబు,కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు, వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రక్తదానం చేద్దాం...మరొకరి ప్రాణం నిలబెదాం...

– ఎంపీపీ జయ చంద్రారెడ్డి



**దువ్వూరు, మేజర్న్యూస్ :** రక్తదానం చేద్దాం మరొకరి ప్రాణం కాపాడుదాం అని ఎంపీపీ జయచంద్రారెడ్డి పిలుపు నిచ్చారు.గురువారం రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన పుర స్కరించుకొని మైదుకూరులో శాసన సభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డి, మైదు కూరు వైకాపా సమన్వయకర్త శెట్టి పల్లె నాగిరెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు దువ్వూరు మండల ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి పేర్కొన్నారు. బుధవారం దువ్వూరులో జయచంద్రారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజుసందర్భంగాదువ్వూరులోవైఎస్ఆర్విగ్రహానికి ఎమ్మెల్యే రఘురా మిరెడ్డి,వైకాపా మైదుకూరు నియోజకవర్గంశెట్టిపల్లె నాగిరెడ్డి పూలమాలవేసి నివాళులర్పిస్తారని ఆయన వివరించారు. అనంతరం కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి పుట్టిన రోజు వేడుకలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. అనంతరం మైదుకూరులో మెగా రక్తదాన వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లుతెలిపారు. కావున మండలంలోని కార్యకర్తలు, నాయ కులు ,ప్రజాప్రతినిధులు హాజరుకావాలని జయచంద్రా రెడ్డి కోరారు.

# విద్యాప్రదాతను విజేతగా నిలుపుదాం

### ఘనంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముందస్తు జన్మదిన వేడుకలు – మున్సిపల్ ఇంచార్జ్ వైస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పేద విద్యార్థులకు విద్యను మరింత దగ్గర చేసి ఎంతోమంది విద్యార్థులకు విద్యనందిస్తున్న విద్యాప్రదాతకు రానున్న ఎన్నికల్లో విజేతగా నిలిచేందుకు అందరూ సహాయ సహకారాలు అందించాలని మున్సిపల్ ఇంచార్జ్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముందస్తు జన్మదిన వేడుకల్లో భాగంగా స్థానిక మహిళా డిగ్రీ కళాశాల యందు ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమానికి మున్సిపల్ ఇంచార్జ్ మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి ముఖ్య మంత్రికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి సంక్షేమ పథకాలను రూపొందించి అన్ని అడ్డంకులు ఎదురైన వాటిని అమలు పరుస్తున్నారని పేద ప్రజల అభ్యున్నతిని ఆకాంక్షి






స్తున్న ముఖ్యమంత్రి ఆంధ్ర రాష్ట్ర ప్రజల ఆశీర్వచనాలు అందుకుని నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ సివిల్ సప్లైడైరెక్టర్ గంగాధర్ రెడ్డి, రెండవ మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్, కౌన్సిలర్లు కొండలరావు, కిషోర్,డానియల్‌బాబుచంద్రమౌళి సంపత్ కళాశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించాలి : బీసీ సంక్షేమ సంఘం నాయకులు

**కడప మేజర్ న్యూస్ :** చట్ట సభల్లో బీసీలకు బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని అలా చేయనిచో కేంద్ర ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తల లింగ మూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద నాగరాజు, ప్రధాన కార్యదర్శి త్రివిక్రమ్,బీసీ పార్లమెంటు అధ్యక్షులు బొర్రా రామాంజనేయులు సలహాదారు సుంకేసుల ఖాదర భాష అన్నారు. బుధవారం స్థానిక పాత రిమ్స్ లోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో జిల్లా స్థాయి సమావేశం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జరగబోయే పార్లమెంటు సమావేశంలో బీసీల రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టాలని జిల్లా కార్యవర్గం మొత్తం ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. దేశ జనాభాలో 52 శాతం ఉన్న బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బీసీలకు జన గణన కేంద్ర ప్రభుత్వం వెంటనేచేపట్టాలనివారు




కోరారు. బీసీలకు ప్రత్యేకం గా కేంద్ర మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, బీసీలకు అన్వయించే క్రిమిలేయర్ ను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని వారు సూచిం చారు. అనంతరం నూతనంగా ఎన్నికాపాడిన పార్లమెంట్ అధ్యక్షులు రామాంజ నేయులు జిల్లా నాయకులు ఘనంగా సన్మానించారు. బీసీ సీనియర్ నాయకులు కళ్య సుధాకర్,గురుస్వామి, మునిరత్నం గౌడ్, రామ్మూర్తి నాయుడు, నరసింహమల్లికార్జున యాదవ్, బి నాగ భూషణం, ఆచారితగిలి వెంకటస్వామి, వెంకటేశ్వర్లు, దస్తగిరి రంగయ్యటిమల్లికార్జునయాదవ్,శ్రీని వాసులు సుబ్బారావు,నారాయణమ్మ,జయశ్రీ,జింకజయ లక్ష్మి ధనలక్ష్మి,యువనాయకులుసిఆర్ఐ సునీల్, నంద్యాల నాగరాజు, నంద్యాల సుబ్బరాయుడు పాల్గొన్నారు

# విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేసిన హారిత ఫౌండేషన్...



**కాశినాయన మేజర్‌న్యూస్ :** కాశినాయన మండలం వరి కుంట్ల గ్రామంలోని యుపి స్కూల్ నందు, కోడిగుడ్లపాడు జడ్పీ హైస్కూల్ నందు, వివేకానంద సేవాశ్రమంలో హరిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుస్తుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమమునకు యూపీస్కూల్ హెడ్మాస్టర్ గుడిమే జోజి రావు సోషల్ టీచర్ సగిలి ప్రసాద్ రావు మాథ్స్ టీచర్ వసుంధర వ్యవస్థాపకులు సన్నపురెడ్డి వెంకటరామిరెడ్డి ఫౌండర్ ఫణి రాజు మరియు ప్రభు కుమార్ ఆర్ యు ప్రసాద్ టీచర్ జగదీష్ టీచర్ బాలరాజు గురు లక్ష్మీ చెన్నయ్యవారి సిబ్బందిపాల్గొని విద్యార్థులకుక్రిస్మస్‌జనవరిసంక్రాంతి పండుగలు పురస్కరిం చుకొని విద్యార్థులకు పేదలకు వృద్ధులకు బట్టలపంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో హెడ్మాస్టర్ జోజిరావు వివేకానంద సేవ సమితి నిర్వాహకులు పాపిజిని రామకృష్ణారెడ్డి జడ్పీహెచ్ స్కూల్ కోడిగుడ్లపాడు సిబ్బంది పాల్గొన్నారు. ఇలాంటి కార్యక్రమం చేయడం వల్ల ఎంతో మంది పేద విద్యార్థిని విద్యార్థులకు సహాయ సహకారం అందిస్తున్న హరిత ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు



# బి.కొత్తకోట పరిధిలో ప్రభుత్వం గార్మెంట్స్ ను ఏర్పాటు చేయాలి

**బి.కొత్తకోట, మేజర్‌న్యూస్ :** బి కొత్తకోట మండలంలో టైలరింగ్ కార్మికుల ఉపాధి కోసం ప్రభుత్వ గార్మెంట్స్ ను ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ తంబళ్లపల్లె ఏరియా కమిటి గౌరవాధ్యక్షులు ఎస్.మనోహర్ రెడ్డి ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘం అయిన బి.కొత్తకోట ఏరియా టైలరింగ్ వర్కర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం, బుధవారం ఉదయం స్థానిక పోకనాటి వీధిలోని యూనియన్ కార్యాలయంలో గౌరవ అధ్యక్షుడు వి.లక్ష్మన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన యస్.మనోహర్ రెడ్డి మాట్లాడుతూ బి.కొత్తకోట ఏరియాలో వేలాదిమంది మహిళలు,పురుషులు టైలరింగ్ పనిచేసుకుంటూ, చాలీచాలని ఆదాయంతో కుటుంబాలను పోషించుకోలేక, పిల్లలను చదివించుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,మార్కెట్లోకి వచ్చిన రెడీమేడ్ దుస్తుల వల్ల దర్జీల ఉపాధి దెబ్బతినిందని,ఇలాంటి పరిస్థితుల్లో ఈ ప్రాంతంలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి, రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ప్రత్యేక చొరవ చూపి,ప్రభుత్వ రంగంలో గార్మెంట్స్‌ను ఏర్పాటు చేసి కార్మికులకు ఉపాధి కల్పించి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



టైలరింగ్ పనిచేసే కార్మికులు శ్వాసకోశ, వెన్నునొప్పి,కంటి చూపును కోల్పోవడం తదితర వ్యాధులతో బాధపడుతున్నారని, ఇటీవల దర్జీలకు చేయూతనిచ్చేకార్యక్రమంలోఅర్హులైనకార్మికులకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం, అసలైన నిరుపేద టైలర్లకు అందలేదని విమర్శించారు. దర్జీలకు సంక్షేమ చట్టం తీసుకురావాలని,నిరుపేద దర్జీ లందరికీ కుట్టుమిషన్లు ఇతర సామాగ్రిని వివక్షలేకుండాపంపిణీచేయాలనిడిమాండ్‌చేశారు. ఈ సమావేశంలో ఏఐటయూసీమండలకార్యదర్శిఎస్.తంబయ్యశెట్టి,యూనియన్‌నాయకులు ఆజాద్ బాషా,వి.ఇమాంసాబ్,వి.రాము,బి.రంగనాథ్,డి.రమణ,డి.శ్రీనివాసులు, హరి కృష్ణనాయుడు,కే.హరి,ఎం.రమణ,జీ.ఖాదర్‌బాషా,సీ.శ్రావణి, వై. అరుణ, కే. నీలావతి,వి.రవనమ్మ,ఎం.రత్నమ్మ,అధికసంఖ్యలోదర్జీకార్మికులు పాల్గొన్నారు

# పట్టణంలో హెూటల్లు తనిఖీ

### మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి



**పులివెందుల మేజర్ న్యూస్ :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో గల పలు హెూటలనుమునిసిపల్ కమిషనర్ వి వి నరసింహ రెడ్డి బుదవారం పట్టణంలోని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హెూటల్ యజమానులతో మునిసిపల్ కమిషనర్ నరసింహారెడ్డి ముఖాముఖిగా మాట్లాడుతూనాన్యమైన ఆహారాన్ని వినియోగదారులకు అందించాలన్నారు.ప్రభుత్వ నిషేధిత సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లు గానీ ప్లాస్టిక్ కవర్ల నందు పార్సిల్ కట్టడము గానీ,ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు హెూటళ్ల యందు వాదరాదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# 23న వైకుంఠ ఏకాదశి కార్యక్రమాలు

### గ్రూప్ ఆఫ్ టెంపుల్ చైర్మన్ సుదీకర్ రెడ్డి



**పులివెందుల మేజర్ న్యూస్ :** ఈనెల 23న శనివారం ముక్కోటి ఏకాదశి పురస్కరించుకుని శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో వివిధ కార్యక్రమాల నిర్వ హణ నేపథ్యంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని దేవాదాయ శాఖ అధికారులు ఆలయ కమిటీ గ్రూప్ ఆఫ్ టెంపుల్ చైర్మన్ సుదీకర్ రెడ్డి రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ముక్కోటి ఏకాదశి వివరాలు పత్రికాముఖంగా తెలియజేస్తూ ముక్కోటి ఏకాదశి కార్యక్రమాల్లో భాగంగా శ్రీ రంగనాథ స్వామి వారికి సుప్రభాత సేవ, పంచామృత అభిషేకం, ఉత్తర వైకుంఠ ద్వార దర్శనానంతరం ఉభయదారులచే శ్రీదేవి భూదేవి శ్రీ రంగనాథ స్వామి కళ్యాణ మహెూత్సవము అనంతరం అన్నప్రసాదాల కార్యక్రమాలు నిర్వహించబడునని కావున భక్తులు పాల్గొని శ్రీమహావిష్ణు అనుగ్రహాన్ని పొందాలని ఆలయ కమిటీ పిలుపునిచ్చారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

### ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎం. విష్ణువర్ధన్



**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ :** లక్కిరెడ్డిపల్లి ఎస్సైగా ఎం. విష్ణువర్ధన్ బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు.కడప జిల్లా వల్లూరు ఎస్సైగా పనిచేస్తుండగా బదిలీపై లక్కిరెడ్డిపల్లి ఎస్సైగా నియమితుల య్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతలకు ప్రాముఖ్యతను ఇస్తానని అన్నారు. పేకాట, జూదం,కోడిపందాలు, మాదకద్రవ్యాలు,అక్రమ ఇసుక రవాణా,అక్రమ మద్యం లాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.శాంతిభద్రతల విషయంలో ప్రజలు పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## సెవెంత్ డే అడ్వంటిస్ట్ ఆధ్వర్యంలో "సెమీ క్రిస్మస్

**కడప సెవెన్ రోడ్స్ మేజర్ న్యూస్ :** సెవెంత్ డే అడ్వెంటిస్ట్ ఆధ్వర్యంలో బుధవారం సెమీ క్రిస్మస్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ పి ఎం ఎం సామ్సన్ మాట్లాడుతూ క్రైస్తవులు ప్రేమ, దయ, ఆదరణ కలిగి జీవించాలని క్రీస్తు చెప్పినట్లుగా అవసరతలో ఉన్న వారికి సహాయం చేయాలనీ సందేశం ఇచ్చారు.కడప, అన్నమయ్య, పుట్టపర్తి, అనంతపురం జిల్లాలోని పని చేస్తున్న పాస్టర్లకు, వారి సతీమనులకు దాతల ద్వారా బట్టలు పంపిణ్ణిశారు, తరువాత ప్రేమ విందులో పాల్గన్నారు. ఈ కార్యక్రమం లో ప్రెసిడెంట్ సెక్రటరీ ఎలీషా, ట్రెసరర్, రాంబాబు, డైరెక్టర్స్, ప్రకాష్, జాన్, శుభాషిణి పాల్గొన్నారు





# ప్రజాసమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

### – జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ప్రజాసమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని జనసేన పార్టీ సీనియర్ నాయకులు శ్రీరామ రామాంజనేయులు ఆరోపించారు. ఇంటింటికి జనసేన కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలో నీరుగట్టువారి పల్లి,రాజానగర్ మొదటి క్రాస్ నందు శ్రీరామ రామాంజనేయులుఆధ్వర్యంలోజనసేన–టిడిపి ఉమ్మడి ప్రచార కార్యక్రమం నిర్వహిం చారు.ప్రతి ఇంటికి వెళ్లి జనసేన– టిడిపి సిద్ధాంతాల గురించి ప్రజలకు వివరించారు. ముఖ్యంగా గౌతమి హైస్కూల్ ఆనుకొనే పెద్ద డంపింగ్ యార్డ్ ఉండడంచాలాబాధాకర మన్నారు.దీంతో విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నార న్నారు.చెత్త పన్ను వసూలు చేస్తున్న ఈ ప్రభుత్వం బడి పక్కనే చెత్త వేయడం అనేది సమంజసం కాదనే విషయం తెలియదా అన్నారు.కేవలం బడి పిల్లలకు కాకుండా చుట్టుపక్కల వీధులకు కూడా కుళ్లిపోయిన చెత్తతో దుర్గంధం వెదజల్లుతున్న పరిస్థితి ఏర్పడింది .ఇదేనా ప్రభుత్వానికి విద్యార్థుల ఆరోగ్యం, ప్రజల ఆరోగ్యంపై ఉండే శ్రద్ధ అని జనసేన పార్టీ తరపున ప్రశ్నిస్తు న్నామన్నారు.ఇప్పటికైనా పారిశుధ్యంపై ప్రభుత్వం,అధికారులు దృష్టి సారించాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ప్రధానకార్యదర్శిదారంఅనిత,సుకన్య,కవిత ప్రసన్న మాధవీలత,మమత,జనసైనికులుధరణి, శివ బహదూర్,శంకర,చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ముందస్తు జన్మదిన వేడుకలు

### సీఎం పుట్టిన రోజు సందర్భంగా 250 మంది విద్యార్థులకు దుప్పట్లు విద్యా సామగ్రి పంపిణీ చేసిన ఎంపీపీ దంపతులు



వేముల మేజర్‌న్యూస్ : వేముల మండలంలోని స్థానిక వేముల కస్తూర్బా గాంధీ గురుకుల విశ్వ విద్యాలయం నందు బుధవారం ఉదయం ప్రియతమ నాయకులు, సంక్షేమ పథకాల సృష్టి కర్త రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 51 వ ముందస్తు జన్మదిన వేడుకలను వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించరు.ఈ కార్యక్రమం కి ముఖ్య అతిధులుగా వేముల మండల కన్వీనర్ నాగెళ్ల సాంబ శివారెడ్డి,వేముల జెడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి,ఎస్ఎంఎస్ కంపనీ సివిఓ మాజీ ఏ ఎస్పీ ఖలీల్ సౌదాగర్ విచ్చేసారు. ముందుగా వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ ఏర్పాటు చేసిన భారీ కేకును వారు, నాయకులు అభిమానులు ప్రజా ప్రతి నిదులు తో కలిసి కట్ చేశారు. అనంతరం వేముల మండల కన్వీనర్ నాగెళ్ల సాంబ శివారెడ్డి, వేముల జెడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి,ఎస్ఎంఎస్ కంపనీ సి వి ఓ మాజీ ఏ ఎస్పీ ఖలీల్ సౌదాగర్,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 51 వ ముం దస్తు జన్మదిన వేడుకలను వేముల లోని కస్తూర్బా గాంధీ గురుకుల విశ్వ విద్యాలయం నందు విద్యార్థుల సమక్షం లో జరుపుకోవడం ఎంతో ఆనందం గా ఉంది అన్నారు,జగనన్న జన్మదినం – జగమంతా పర్వదినం”గా ఉందని అన్నారు.రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిండు నురెన్నూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. రాబోయే 30 సంవత్సరాలు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా మా నాయకులు వైఎస్ అవినాష్ రెడ్డి ఎంపీగా ఉండాలి అని కోరారు.అనంతరం వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి దంపతులు ఏర్పాటు చేసిన దుప్పట్లు విద్యసమాగ్రినీ వారు 250 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు.అలాగే పాటశాలలో విద్యార్థులకు ఎంపీపీ దంపతులు విందు భోజనం ఏర్పాటు చేశారు.అనంతరం పాటశాల సిబ్బంది అతిథులను సన్మానించారు. అంతక ముందు విద్యార్థులు స్వాగత గీతాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అలాగే ఎస్ఎంఎస్ కంపనీ సివిఓ మాజీ ఏ ఎస్పీ ఖలీల్ సౌదాగర్ పాటశాలకి కంప్యూటర్ ప్రింటర్‌ను అందిస్తాను అని తెలియ జేశారు.ఈ కార్యక్రమం లో సొసైటీ అధ్యక్షులు గంగిరెడ్డి, ఎంపీ టీసీలు గీతాంజలి,లక్ష్మి దేవి, సర్పంచ్ లు నిర్మల,రామాంజ నేయులు, నారాయణ స్వామి,చంద్ర,నగప్ప, అర్జున,వ్యవసాయ సంఘం సభ్యులు రమాదేవి, కో ఆప్షన్ మండి మా పీర,రామ సుబ్బారెడ్డి,చల్లా సుదర్శన్, శివరామ కృష్ణయ్యా,మాజీ ఎంపీటీసీ మల్ రెడ్డి,చంద్ర శేకర్ రెడ్డి,వేమ నారాయణ రెడ్డి,రాఘవ రెడ్డి,లక్ష్మి రెడ్డి,గంగిరెడ్డి,శ్రీను,సూరి,బ్రహం రెడ్డి, రాజన్న, పుల్లారెడ్డి,జర్మియ, ముస్కిన్, ఖలీల్, ఇమ్రాన్,సాయి,బాధుల్ల,సిబ్బంది శారద, భార్గవి ఎంపీటీసీలు,సర్పంచ్‌లు వివిధ ప్రజా ప్రతినిదులు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ సంకల్ప యాత్ర....

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలో బుధవారం వికసిద్భారత్‌సంకల్పయాత్రపెద్దపాల్యం, సోంపల్లి పంచా యతీలో నిర్వహించి కేంద్రప్రభుత్వంప్రజలకుఅందించే పథకాలను గురించి వివరిస్తూ కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పోలప్ప, బిజెపి రాష్ట్ర కోపరేటివ్ కన్వీనర్‌సెల్ జాయింట్ కన్వీనర్ బి గోపాల్ రెడ్డి ,అసెంబ్లీ కన్వీనర్ అన్నలదేవి మంగరాజు,మండలఅధ్యక్షుడుపి.వి.జయరాంరెడ్డి ,జిల్లా ఉపాధ్య క్షుడు గోరంట్లరమేష్,యాత్రకోఆర్డినేటర్ మనోహర్ గౌడ్ ,కిసాన్ మోర్చా అధ్యక్షుడు సుధాకర్, భాస్కర్ రెడ్డి, వెంకట్ శివ , యువమోర్చా నాయకుడు సోమశేఖర్, ఎంపీపీసాయిలీలఉమామహేష్,సర్పంచులుశోభరాణి,విష్ణువర్ధన్ రెడ్డి, సర్పంచులు,ఎంపీటీసీలు,మండలస్థాయిఅధికారులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# విద్యార్థిని రేఖకు ఆర్థిక సాయం...



విద్యార్థికి ఆర్థిక సాయం అందజేస్తున్న జనసేన నాయకులు

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని కస్తూరిబా బాలికలవిద్యాలయవిద్యార్థిని రేఖఅండర్ 19 క్రికెట్ టోర్నమెంటుకు ఎంపికైన విషయం విదితమే. తంబళ్లపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ పోతుల సాయినాథ్ విద్యార్థిని రేఖ కు అభినందనలు తెలియజేసి భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి వెళ్లాలని ఈనెల 27వ తేదీ నుండి ఇండియా నేపాల్ క్రికెట్ టెస్ట్ మ్యాచ్ ఆడేందుకు నేపాల్ వెళ్లడానికి విద్యార్థినికి రూ 5000 ఆర్థిక సాయం అందజేశారు. తంబళ్లపల్లి జనసేనపార్టీఇంచార్జ్ పోతుల సాయినాథ్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు షోరూం సూరి, జెసిబి శ్రీనివాసులు మండల ప్రధానకార్యదర్శులుఅంజి,మహేష్, పవర్ ఆఫ్ ద టీమ్ అధ్యక్షులు గుమ్మిశెట్టి గోపాలకృష్ణ,గౌస్, ఇర్షాద్, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలుపాల్గొన్నారు.

# పీలేరును క్లీన్ అండ్ గ్రీన్ లో జిల్లాస్థాయిలో గుర్తింపు తెస్తా...

### – సర్పంచ్ జీనత్ షఫీ



**పీలేరు మేజర్ న్యూస్ :** పీలేరు గ్రామపంచాయతీని క్లీన్ అండ్ గ్రీన్ లో జిల్లా స్థాయిలో గుర్తింపు తెస్తానని సర్పంచ్ జీనత్ షఫీతెలిపారు. బుధవారం ఆయన తన సిబ్బందితో స్థానిక నాయకులతో కలిసి తిలక్ రోడ్, బండ వీధి, ఎన్టీఆర్ నగర్లో తిరిగి ఇంటి యజమానులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. కార్మికులువీధులలో మురికి నీటి కాలువలను శుభ్రపరిచి సున్నపు పొడి చల్లారు. వీధి దీపాలు తాగునీటి కొరత రేషన్ కార్డులు పెన్షన్లు ఇంటినీవేశస్థలాలపై ఎవరు అడగలేదు. అనంతరంఆయనవిలేకరులతో మాట్లాడుతూ క్లీన్ అండ్ గ్రీన్ తో పాటు పీలేరును అన్ని రంగా లలో అభివృద్ధి చేస్తానని పంచాయతీ నిధులతో పాటుమంత్రిపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎంపీ మిథున్ రెడ్డి శాసనసభ్యుడు చింతల రామచంద్రారెడ్డి నిధులతో వేసవిలో త్రాగునీటి కొరత రాకుండా ఆర్వో ప్లాంట్లు మరియు తాగునీటి బోర్లను వేయిస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో యువనాయకులు జీవి రాకేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ హుమాయున్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కూన సత్యం,వైసీపీయువనాయకులు జావిద్, కాకులారం భాస్కర్‌రెడ్డి,నాగభూషణ,మహేశ్వర్ రెడ్డి, వెంకట రమణారెడ్డి, ఎంపీటీసీ జైపాల్ రెడ్డి, సపురాభి, రాజేశ్వరి,రెండవసచివాలయ కార్యదర్శి సంయుక్త, వీఆర్వో శిల్పా, సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ బావాజీ, మహిళా పోలీసులు పాల్గొన్నారు

# జగన్ ప్రభుత్వం మేలు చేసి ఉంటేనే వైసిపికి ఓటు వేయండి

### ఎమ్మెల్యే రాచమల్లు



**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్‌న్యూస్ :** సీఎంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రజలకు మేలు జరిగి ఉంటేనే రాబోయే సార్వత్రిక ఎన్నికలలో తిరిగిసీఎంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బుధవారం స్థానిక మూడవ వార్డులోసీఎం జగన్ ఎమ్మెల్యే రాచమల్లు పుట్టినరోజు సందర్భంగా ఏపీపీఎస్సీ మాజీ కమిటీ సభ్యులు నిమ్మకాయల సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్షేమ సేవకులకు నగదు ప్రోత్సాహం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మేలు చేసే సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందో ఆ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో వాలంటీర్ల పాత్ర ప్రధానమని వారికి నగదు ప్రోత్సాహం అందిస్తున్న నిమ్మకాయల సుధాకర్ రెడ్డిని ఆయన అభినందించారు. నిమ్మకాయల సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మానవతా హృదయంతో ఎంతోమందికి సేవలందిస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సేవలు మరువలేని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో సీఎంవైఎస్‌జగన్మోహన్‌రెడ్డిప్రొద్దుటూరు నియోజకవర్గం అభివృద్ధి చేయడంలో ఎమ్మెల్యే రాచమల్లు వారన్నారు ఈ సందర్భంగా వారికి తన ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి కాకర్ల నాగ శేషారెడ్డి సౌరి సుభాష్ రెడ్డి స్థానిక వైసిపి నాయకులు మహబూబ్ బాషా,భాషడీలర్‌భాష,వైసీపీనాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# అరణ్యవాసం ముగిసింది : అధికారంలోకి కాంగ్రెస్ రాబోతుంది

### –కాంగ్రెస్ పార్టీ మీడియా ఛైర్మన్.యన్.తులసిరెడ్డి

**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీకి అరణ్యవాసం ముగిసిందని కాంగ్రెస్ పార్టీ మీడియా ఛైర్మన్ డా.యన్. తులసిరెడ్డిఅన్నారు.బుధవారంఒంటిమిట్టలోమీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో పదేళ్ల తర్వాత అరణ్యవాసం ముగించుకుని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అదే విధంగా రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ లో కూడా కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని తులసిరెడ్డి ధీమా వ్యక్తంచేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తూనే ఆరు సూత్రాల కార్యక్రమం అమలు చేస్తుందని తెలిపారు.రాష్ట్రంలో రైతులు అప్పులు ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు అప్పులు ఊబి నుండి బయటపడేసందుకు వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తుందన్నారు. ఈ మీడియా సమావేశంలో కడపజిల్లా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గుండ్లకుంట శ్రీరాములు, కాంగ్రెస్ పార్టీ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి మనోహర్ బాబు,పొట్టిపాటి చంద్ర శేఖర్ రెడ్డి,వేణు గోపాల్ రెడ్డి,శ్రీనివాసులు, అమర్, ఉత్తన్న,సుబ్బారాయుడు, వినయ్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## మా మాట నమ్మండి.. ఒక్క ఛాన్స్ ఇవ్వండి

– కాంగ్రెస్ నేత తిరుపాల్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ కూడా ఒక్కసారి అవకాశం ఇవ్వండి మా మాట నమ్మండి అంటూ ఆ పార్టీ నేత తిరుపాల్ రెడ్డి ప్రచారం చేపట్టారు. బుధవారం పులివెందుల, వేముల మండలంలో పలు గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా హెూటల్లు, దుకాణాలు తదితర ప్రాంతాల్లో ఆరు సూత్రాల అమలు కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు సూత్రాల అమలు కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు ఆ మేరకు మేనిఫెస్టో కూడా రూపొందిస్తారన్నారు. రూ.500 లకే వంట గ్యాస్ సిలిండర్. రూ.3 లక్షల వరకు వ్యవసాయ రుణమాఫీ. ప్రతి పేద కుటుంబానికి నెలకు రూ.1500ల ఆర్థిక సాయం, ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా, కడపకు పరి శ్రమ ఏర్పాటుతోపాటు మరిన్ని విభజన అంశాలు నెరవేరుస్తామన్నారు. కాంగ్రెస్‌పార్టీకి ఒకసారి అవకాశం ఇస్తే అభివృద్ధి ఏమిటో చూపిస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన కోరారు..

## కేరింగ్ హార్ట్స్ లవింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో క్రిస్మస్‌కు దుస్తుల పంపిణీ



**కలసపాడు మేజర్ న్యూస్ :** కలసపాడు మండలం చెన్నుపల్లి గ్రామంలో కేరింగ్ హార్ట్స్ లవింగ్ హాండ్స్ సొసైటీ అధ్వర్యంలో బార్బరా డెన్నిస్ డొలన్, జైమీ అండ్ టిం హాస్ సహకారంతో షుమారు 30 మందికి క్రిస్టమస్ గిఫ్ట్ రూపంలోబట్టలుఅందించడంజరిగింది.గిఫ్ట్అందుకున్న వారు మాట్లా డుతూ బార్బరా అండ్ డెన్నిస్ డోలన్,జయిమీ టింహాస్ దాతలకు హృదయ పూర్వక కృతజ్ఞతలు క్రీస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. సొసైటీ సభ్యులు మాట్లాడుతూ వారుచేస్తున్న సేవలను తెలియాచేసారు కడప జిల్లా లో కోవిడ్ సమయంలోవరదలసమయంలోఅనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామని, మున్ముందుమరింతగామాసేవలుఅందుబాటులోకి తెస్తామని తెలియాచేశారు.

## జిల్లా సైన్స్ ఫెయిర్‌కు బోయన పల్లె విద్యార్థిని ఎంపిక

**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం లోని కొత్త బోయినపల్లి యస్.జె.యస్.యమ్.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మండల స్థాయి సైన్స్ ఫెయిర్‌లో ప్రతిభ చాటారు.మంగళవారం మన్నూరుజిల్లాపరిషత్‌ఉన్నతపాఠశాలలోమండలస్థాయి సైన్స్ నిర్వహించారు. ఈ పోటీలో నీటి అలారం ప్రాజెక్టులో బోయిన పల్లె విద్యార్థిని మండల స్థాయిలో 8వ తరగతికి చెందిన లోహిత కు మొదటి బహుమతి సాధించి జిల్లా స్థాయికి చేరుకుంది.మండల స్థాయిలో 7వ తరగతి కి చెందిన షమీరా గ్లోబెల్ వార్మింగ్ మరియు మొఘల్ ఎంపైర్ ఆల్బమ్ ద్వితీయ స్థానం పొందారు. 8వ తరగతికి చెందిన షాహిదా కిపంట రక్షణ లో 3వ బహు మతిసాధించగాబయాలజీ ఉపాధ్యాయు రాలు డి.శ్రీలత ను ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలుభారతీఆధ్వర్యంలోప్రతిభచాటిన బాలికలను అభినం దించారు.ఈకార్యక్రమంలోఉపాధ్యాయులుటి.యం.డి.షఫీ,యస్. శారదా, పి.శివయ్య,పి.జనార్ధన్,దండుసుబ్బారెడ్డి,కె.వి.రమణనాయుడు,యస్.వి. రా మరాజు,యన్.అమరావతి,ఏ.శివప్రసాద్,యస్.ప్రభాకర్‌రావు,మజ్జారి చెన్నకే శవులు,పి.యల్.యన్.వి.ప్రసాద్‌రావు,పి.డి.యం.ఈశ్వర్‌నాయక్, పి.విజయ బాస్కర్,యం.రెడ్డి బాబు, బి.శేషగిరి, దార్ల శ్రీనివాసులు ఆచారి పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తీసుకురావడమే లక్ష్యం

– మైనార్టీస్ రైట్స్ సేవా సమితి పట్టణ అధ్యక్షులు సమీర్



మదనపల్లె,మేజర్ న్యూస్ : మైనార్టీస్ రైట్స్ సేవా సమితి ద్వారా మదనపల్లి పట్టణ అధ్యక్షులుగా సుపరిచితుడైన సమీర్ అనేక కార్యక్రమాలు చేపట్టి గుర్తింపు పొందారు.మైనార్టీల హక్కు ల సాధన కోసం వారి శ్రేయస్సు కోసం,పేద మైనార్టీలకు అండగా నిలవడంలో దాతృత్వాన్ని చాటు కున్నారు.మైనారిటీస్ రైట్స్ సేవా సంస్థ అనేక కార్య క్రమాలను చేపట్టి మైనార్టీ పేదలకు అండగా నిలిచిన విషయం విధితమే.ఇందులో ముఖ్య ంగా ఆర్థికంగా వెనుకబడ్డ నిరుపేద మైనార్టీ కుటుంబాలను గుర్తించి వారి కుటుంబాల్లో ఆడపిల్లలు వివాహాలకు అండగా నిలిచి వివాహం జరిపిం చడంతో పాటు ఆర్థికంగా ఆదుకున్న ఘనతనుసొంతం చేసుకు న్నారు. అంతే కాకుండా ప్రభుత్వం నుంచి పేద మైనారిటీ కుటుంబాలకు అందే సంక్షేమ పథకాలను వారికి అందిం చడంలో సహాయ సహకా రాలు అందించి అండగా నిలిచారు. వన భోజన కార్యక్రమాలను ఏర్పాటు చేసి జాతి అభ్యున్నతికి ఐక్యతకు దోహద పడ్డారు.పేదముస్లిం మైనార్టీ లపై జరుగుతున్న దాడులను ఖం డిస్తూ సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లడంలో అగ్రభాగాన నిలి చారు.అంతే కాకుండా కులమతా లకు అతీతంగా జరిగే కార్యక్రమాల్లో పాలుపంచుకొని మత సామరస్యానికి పెద్దపీట వేశారు.మదనపల్లి జిల్లా సాధన కోసం గళమెత్తి అనేక కార్యక్రమాల్లో పాలుపంచు కొన్నారు. ఇదే స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీలో చేరి పార్టీని అభివృద్ధి చేయడానికి నడుం కట్టారు.పార్టీ పెద్దలు,మదనపల్లె నియోజకవర్గం ఇంచార్జి ఎస్.రెడ్డి సాహెబ్ ఆదేశాలు మేరకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో భాగస్వాము లవుతూ పార్టీ ఆశ యాలనుప్రతి ఇంటికి తీసుకెళ్లడానికి కృషి చేస్తానని సమీర్ వెల్లడించారు.

## బాబు షూరిటీ భవిషత్తు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్న పుట్టా



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు నియోజకవర్గం లోని కాజీపేట మం దలం పుల్లూరు పంచాయతీ సరంఖాన్ పేట లో బాబు షూరిటీ భవిషత్తు గ్యారంటీ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న మైదుకూరు టిడిపి ఇన్‌ఛార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ ప్రతి ఇంటింటి కీ వెళ్లి అక్కచెల్లమ్మలను, ప్రజలను కలసి బాబు ప్రకటించిన మ్యాని పోస్ట్ లోని మహాశక్తి పథకం గురించి వివరించడం జరిగినదికుటుంబానికి సంవత్సరానికి మూడు సిలిం డర్లు,మహిళలకు జిల్లా లో ఆర్టీసి లో ఉచిత ప్రయాణం,చదువుకునే పిల్లలకు ఒక్కరికీ 15 వేలు,నిరుద్యోగ భృతి 3 వేలు,మహిళకు నెలకు 15 వందలు తదితర పథకాలను ప్రచారం చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి,అచ్చుకట్ల జిలాన్,ఫారూఖ్, జండాల భాష,కమలాపురం గౌస్,ఖాసీంఫీరా,షమీ,నూరుల్లా,ఆశీఫ్,,జలీల్,ఖాదీరుల్ల,ప్రతాప్ రెడ్డి,నంద్యాల సుబ్బయ్య,శివారెడ్డి,జి సుబ్బయ్య, అచతదితర తెదేపా నేతలు పాల్గొన్నారు.

## నవశకం మహాసభలో మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్...

**బి. కొత్తకోట, మేజర్‌న్యూస్** : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర ముగింపు నవశకం మహాసభకు తంబళ్లపల్లి టీడీపీ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్, రాజంపేట పార్లమెంట్ నాయకులు గంటా నరహరి హాజరయ్యారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రజా చైతన్యమే లక్ష్యంగా జనవరి 27 న కుప్పం నియోజకవర్గం నుంచి యువగళం పాదయాత్ర 226 రోజులు సుమారు 3,132 కిలోమీటర్లు దిగ్విజయంగా పూర్తి చేసిన సందర్భంగా బుధవారం విజయనగరం జిల్లా భోగాపురం మండలం పోలిపల్లి గ్రామంలో నవశకంమహాసభ జరిగింది.ఈమహాసభ లో మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్, రాజంపేట పార్లమెంట్ నాయకులు గంటా నరహరి తోపాటు టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి ఎండి మస్తాన్, అధిక సంఖ్యలో తంబళ్లపల్లి నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



## ఎల్ఐసిలో వేతన సవరణ చర్చలు ఎప్పుడు?




**కడప సెవెన్ రోడ్స్ మేజర్‌న్యూస్ :** ఎల్ఐసి యాజ మాన్యంవేతన సవరణ చర్చలు తక్షణం నిర్వహిం చాలని, సిబ్బంది సంఘాల జాయింట్ ఫ్రంట్ నాయకులు చంద్రపాల్, రఘునాథరెడ్డి, సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. యూనియన్ అధ్యక్షుడు అవధానం శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన నిరసన ప్రదర్శనను ఉద్దేశించి వారు మాట్లాడుతూ, డిసెంబర్11, 12 తేదీలలో చర్చలు అని ప్రక టించి, వాటిని వాయిదా వేయడం లో అంతర్యం ఏమిటని వారు నిలదీ శారు. బ్యాంకింగ్ రంగంలో వేతన సంవత్సరం చర్చలు కొలిక్కి వచ్చాయని, ఎల్ఐసి లో వేతన సవరణ గడువు ముగిసి 17 నెలలైనా, ఇంకా చర్చలే ప్రారంభించక పోవడం ఏమిటని వారు నిలదీశారు. 25 సంవత్సరాల పోటీ తర్వాత కూడా బీమా రంగంలో ఎల్ఐసి ని అగ్రగామిగా, ప్రజలు ఆదరించే సంస్థగా నిలిపిన ఘనత సిబ్బందిదేనని అన్నారు. నూతన పెన్షన్ స్కీం వర్తించే సిబ్బంది విషయంలో 14% యాజమాన్య పిఎఫ్ వాటా పై తక్షణం నిర్ణయం ప్రకటించాలని అన్నారు. సంస్థ అవసరాలమేరకునూతన నియామ కాలు చేపట్టా లని వారు డిమాండ్ చేశారు. సంస్థ కార్యకలా పాలలో,సిబ్బందిసంబంధిత అంశాలలో యాజ మాన్యఏకపక్షవైఖరిని తాము వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో యూని యన్ నాయకులు ఎల్లారెడ్డి,అక్బర్‌బాషా,సరళ వారిజాతమ్మ, మహే శ్వర్‌రెడ్డి,రాజు, కుమార్, అయ్యావా రెడ్డి, వసుప్రద, అమీనా పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఉల్లాసం..దేహ దారుడ్యానికి క్రీడలు అవసరం

బెటాలియన్ కమాండెంటు శ్రీనివాసరావు



**సిద్దవటం మేజర్ న్యూస్ :** మానసిక ఉల్లాసానికి, దేహ దారుడ్యానికి క్రీడలు ఎంతో అవసరమని 11వ ఏపీఎస్పీ బెటాలియన్ కమాండెంటు ఎన్. శ్రీనివాసరావు తెలిపారు. సిద్దవటం మండలంలోని భాకరాపేట గ్రామ సమీపంలో ఉన్న11వ ఏపీఎస్పీ బెటాలియన్ లో బుధవారం 16వ వార్మిక స్పోర్ట్స్ అండ్ గేమ్స్ 2023 మీట్ పోటీలను కమాండెంట్ పావురాన్ని గాలిలోకి వదిలి క్రీడలను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మొదటగా బెటాలియన్లోని కంపెనీల పోలీసులు కవాతు నిర్వహించగా కమాండెంటు వారికి వందన స్వీకారం గావిం చారు. తరువాత పోలీసు సిబ్బంది మార్చి ఫాస్టు చేశారు. అనంతరం కమాండెంటు మాట్లాడుతూ ఈ క్రీడోత్సవాలు మనలో ఉన్నటువంటి మానసిక ఉల్లాసానికి, ఐక్యతకు ప్రత్యేకతగా చెప్పకోవచ్చున న్నారు. జనరల్గా ఇటువంటి క్రీడలు ఆడటం వల్ల మన శరీర దేహదారుడ్యాన్ని కూడా పెంపొందించు కోవచ్చునన్నారు.యూనిఫామ్‌ఫోర్స్ లో ఉన్నవారికి ఎక్కడైనా సరే మనిషికి తెలివి తేటలు ఎంత ముఖ్య మో శారీర దారుడ్యం కూడా అంతే ముఖ్యమ న్నారు. పోలీస్ సిబ్బంది డ్యూటీలు కష్టతరంగాను, క్లిష్టతరంగానూ ఉంటాయన్నారు. క్రీడలు ఆడటం వల్ల మనలోని స్టైంత్ ను మెరుగు పరుచు కుంటామన్నారు. అనంతరం పోలీసులు 100 మీటర్లు, 800 మీటరు, పరుగుల పోటీలు, క్రికెట్, వాలీబాల్, లాంగ్ జంప్, షాట్పుట్, షటిల్ వంటి క్రీడా పోటీలను నిర్వహించారు. 800 మీటర్ల పరుగుల పోటీలో సి-కంపెనీకి చెందిన కె. అనీల్ కుమార్ మొదటి స్థానంలో నిలిచారు. రెండవ స్థానంలోడి-కంపెనీకి చెందిన యు. రవి, మూడవ స్థానంలో ఎఫ్- కంపెనీకి చెందిన టి. అశోక్ గెలుపొందగా వారికి కమాండెంటు శ్రీనివాసరావు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్‌కమాండెంటుకె.ప్రభుకుమార్, అసిస్టెం టు కమాండెట్లు వి. కేశవరెడ్డి, కె. వెంకట్ రెడ్డి, వి. విజయప్రసాద్,ఎన్.డి.ప్రసాద్,ఆర్ఐలు, ఆర్ఎస్ ఐలు,ఏఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు



# అంబరాన్ని అంటిన ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

సంజీవరాయ సన్నిధిలో రాచమల్లు – తరలివచ్చిన అభిమానులు కార్యకర్తలు – గౌతమ్ రెడ్డి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం..



**రాజుపాళెం మేజర్‌న్యూస్ :** అభిమానులు నాయకులు కార్యకర్తల హర్షద్వానాలు కేరింతల నడుమ ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి జన్మదినవేడుకలుఅంగరంగవైభవంగా నిర్వహించారు.బుధవారంమండల కేంద్రమైన రాజుపాళెం లోని టీటీడీ కల్యాణ మండపంలో వైసీపీ యువ నాయకుడు ముడియం గౌతమ్ రెడ్డి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం జరిగింది. కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసినజన్మదినవేడుకల్లో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి అభిమానులకుపంచిపెట్టారు. ఈ సందర్భంగా ఇక్కడికి విచ్చేసిన అభిమానులు, వైసిపి నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యేను పూల మాలతో ముంచేత్తారు. రక్తదాన శిబిరాన్ని పరిశీలి ంచిన అనంతరం ఎమ్మెల్యే స్వయంగా అభిమా నులకు అన్నం వడ్డించారు. గ్రామ వాలంటీర్లు కూడా పాల్గొని ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

**వెల్లాలక్షేత్రంలో ఆలయ మర్యాదలతో ఎమ్మెల్యే కు స్వాగతం :** త్రేతా యుగం నాటి చరిత్ర కలిగిన వెల్లాల శ్రీ చెన్నకేశవ సంజీవరాయ స్వామిని బుధవారం ప్రొద్దుటూరు శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి దర్శించుకున్నారు.ఎమ్మెల్యే జన్మదినంసందర్భంగాస్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా మండల వైసీపీ నాయకుడు కానాల బలరామిరెడ్డి వెల్లాల వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే రాచమల్లుకు ఘన స్వాగతం పలికారు. పూల బొకేలు, పూల మాలలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరంఆలయ అర్చకులు, దేవస్థానం సీనియర్ అసిస్టెంట్ రామమోహన్ ఎమ్మెల్యేకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామివారి శేష వస్త్రం అందించి అర్చకులు వేద



ఆశీర్వాదంచేశారు.అనంతరం వృద్ధుల ఆశ్రమంలో పండుటాకుల మధ్య ఎమ్మెల్యే రాచమల్లు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలియ కార్పొరేషన్ చైర్మన్ జింక విజయలక్ష్మి , ఇంచార్జి ఎంపీపీనారాయణ, రెడ్డి వైసిపి మండల అధ్యక్షులు గుద్దేటిరాజారాంరెడ్డి,సచివాలయంకన్వీనర్ వెలవలి శేఖర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సుబ్బ రత్నమ్మ వైసిపి రాష్ట్రకార్యదర్శిపోరెడ్డి నరసింహారెడ్డి మండల వైసీపీ నాయకులువెంకటరెడ్డి,శివశంకర్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి,వెంకట సుబ్బారెడ్డి, రామ కృష్ణారెడ్డి, భాస్కర్ రెడ్డి ,జయరామ కృష్ణయ్య తోపాటు పెద్ద ఎత్తున అభిమానులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# తన ప్రేమను చాటి చెప్పిన పర్వదినం

ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సీఐ రామకృష్ణారెడ్డి..



**కమలాపురం మేజర్‌న్యూస్ :** తన ప్రేమను చాటి చెప్పిన పర్వదినం సందర్భంగా ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో కమలాపురం సిఐ రామకృష్ణారెడ్డి ఎస్ ఐ హృషి కేశవరెడ్డిలు కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం నిస్సి ప్రాఫిట్ మినిస్ట్రీస్ ఫౌండర్ బ్రదర్ బి. సునీల్ దత్ ఆధ్వర్యంలో క్రిస్మస్ గీతాలు, చిన్నపిల్లల కొరియోగ్రఫీ, యవనస్తుల స్కిట్స్, కిస్మస్ కేకు, ట్రీ ,డిన్నర్ తదితర కార్యక్రమాలను ఎంతో ఘనంగా నిర్వహించారు. యేసుక్రీస్తు ఈ లోకానికి వచ్చి తన ప్రేమను చాటి చెప్పిన పర్వ దినమే క్రిస్మస్ అన్నారు. ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు, ఈ కార్యక్రమంలో స్థానిక పాస్టర్లు, కమలాపురం పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రభుదాసు, వైస్ ప్రెసిడెంట్ పాల్ కుమార్, జాయింట్ కార్యదర్శి రాజ్ కుమార్, బ్రదర్ రాజు, సురేంద్ర పాల్, హెప్సీ బా సామెల్ ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన పాస్టర్లు క్రైస్తవ పెద్దలు పాల్గొన్నారు..



# బాబు షూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ

బి.టెక్ రవితో అడుగేద్దాం – మారెడ్డి జయభరత్ రెడ్డి



**తొండూరు మేజర్ న్యూస్ :** పులివెందుల నియోజకవర్గంలోని తొండూరు మండలంలోని భద్రంపల్లె, కొత్తపల్లె గ్రామలలో బాబు షూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలోలి ఇంటింటికి తిరుగుతూ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ,వారి కష్టాలను తెలుసుకుంటు, వైకాపా రాక్షస పాలన ధోరణిని ప్రజలకు వివరిస్తూ టీడీపీ మేనిఫెస్టో కరపత్రాలను పంచుతూ రాబోయే ఎన్నికల్లో తెదేపాకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీ ని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించిన పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి సోదరుడు తొండూరు మండల పరిశీలకుడు మారెడ్డి జయభరత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో తొండూరు మండల టీడీపీ ఇంచార్జ్ శివమోహన్ రెడ్డి, పులివెందుల టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఆన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి,క్లస్టర్ ఇంచార్జ్ నరాల రవికుమార్ రెడ్డి, భద్రంపల్లె, కొత్తపల్లె టీడీపి నాయకులు ,.నాగేశ్వర రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి,శివనారాయనా రెడ్డి, మాజీ సర్పంచ్ నారాయణ, పాలకొండ్రాయుడు, గంగాధర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి,తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు,క్లస్టర్ ఇంచార్జ్ లు,యూనిట్ ఇంచార్జ్ లు,ప్రజలు పాల్గొన్నారు



# అమృత్ సరోవర్ పనులకు మొదటి ప్రాధాన్యత




ఉపాధి పనులపై సమీక్షిస్తున్న ఏపీవో అంజనప్ప

**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి మండలంలో జరిగే ఉపాధి హామీ పనులలో భాగంగా అమృత్ సరోవర్ పనులకు మొదటి ప్రాధాన్యత నివ్వాలని ఉపాధి హామీ ఏపీవో అంజనప్ప పిలుపునిచ్చారు. బుధవారం ఏపీ డి మధుబాబు ఆదేశాల మేరకు జరిగిన క్షేత్ర సహాయకుల సమీక్షలో ఆయన మాట్లాడుతూ 2023–24 ఆర్థిక ఏడాదికి చేపట్టాల్సిన ఉపాధి హామీ పనులను క్షేత్రస్థాయి సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన గుర్తించాలన్నారు. ఈ పనులు మంజూరు తర్వాత ఏప్రిల్ మాసం నుండి ఉపాధి హామీ పనులు ఊపందుకోవాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఉపాధి హామీ పనులలో రైతులకు ఉపయోగపడే పండ్ల తోటల పెంపకం తో పాటు సంరక్షణ, పురాతన వ్యవసాయ బావుల పూడికతీతలు, సాగునీటి వనరుల ఆయకట్టులో కాలువల మరమ్మత్తు పనులు, మారుమూల గ్రామాల్లోని ప్రభుత్వ స్థలాలలో మొక్కలు పెంపకం, రైతులు వారు కోరిన పండ్ల మొక్కలు నాటుకోవడం సంరక్షణ తో వారి ఆర్థిక అభివృద్ధికి సహకరించాల్సిన బాధ్యత మనదేనన్నారు.ఇంజనీరు రామన్న రాబోయే ఆర్థిక ఏడాది ఉపాధి హామీ ప్రణాళిక పై ఎఫ్ ఏ లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టి ఏ లు వెంకటరమణ, నాగార్జున, శేఖరమ్మ, సిబ్బంది రామచంద్ర, ఆయేషా క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట రామతీర్థంలో గుర్తుతెలియని మృతదేహం



**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** కడప జిల్లాఒంటిమిట్ట కడప చెన్నై ప్రధాని రహదారి పక్కనే ఉన్న రామ తీర్థంలో గుర్తుతెలియని (45) మృత దేహం కనిపించడం జరిగింది మృతుని వంటిపై ఉన్న గోవింద మాల,పసుపు పచ్చని దుస్తులు .ఉన్నాయి దీనికి సంబందించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మిట్స్ కళాశాలకు మాట్ ల్యాబ్ నుంచి అరుదైన గుర్తింపు

– ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ వెల్లడి

కురబలకోట,మేజర్ న్యూస్ : మదనపల్లె పట్టణం సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కు (మాట్ ల్యాబ్) నుంచి అరుదైన గుర్తింపు లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో మాట్ ల్యాబ్ కాలేజ్‌వైడ్ క్రెడెన్షియల్ ప్రోగ్రాంలో భాగంగా కళాశాలలోని విద్యార్థులు అధ్యాపకులు మాట్ ల్యాబ్ సాఫ్ట్వేర్ ను అధికభాగంలో ఉపయోగించి వివిధ పరిశోధనలను చేసినందుకుగాను ఐడెన్టిఫైడ్ ఇనిస్టిట్యూట్ గుర్తింపు లభించిందని ఆయన అన్నారు.బెంగళూరుకు చెందిన మాత్ వర్క్స్ ఎడ్యుకేషన్ సేల్స్ మేనేజర్ జహిదా వసీం చేతుల మీదుగా గుర్తింపు ధ్రువికరణ పత్రాన్ని కళాశాలవైస్‌ప్రిన్సిపాల్‌డాక్టర్ రామనాథన్ కు అందజేశారు.జాతీయ స్థాయిలో 40 కళాశాలలకు ఈ గుర్తింపు రాగా అందులో మిట్స్ కళాశాల ఒకటని ఆయనఅన్నారు.కార్యక్రమంలో విభాగాధిపతులు అధ్యాపకులు పాల్గొన్నారు.



# హుండీ దొంగతనం చేసిన వ్యక్తిని పట్టుకున్న పోలీసులు

**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండలంలోని అంబకపల్లి గ్రామంలో మూడు నెలల కిందట గంగమ్మ దేవాలయంలో హుండీ దొంగతనం జరిగిన కేసు సంబంధించి కడప జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ ఉత్తర్వుల మేరకు పులివెందుల డిఎస్పి వినోద్ కుమార్ ఆదేశాల మేరకు పులివెందుల రూరల్‌సిఐబి.బాలమదిలేటి సమక్షంలో బుధవారం లింగాల ఎస్ ఐ జె.రవికుమార్ వారి సిబ్బంది కలిసిఅంబకపల్లి గ్రామంలో గల మురారిచింతల క్రాస్ రోడ్డు పులివెందుల ముదిగుబ్బ మెయిన్ రోడ్డు నందు వాహనాలు తనిఖీ చేస్తుండగా ముదిగుబ్బ వైపు నుండి ఇద్దరు వ్యక్తులు పోలీసులైన మమ్మలను చూసి పారిపోతూ ఉండగా కొంత దూరం వెంబడించి మోటార్ సైకిల్ నడుపుతున్న వ్యక్తిని పట్టుకోగా వెనక కూర్చున్న మరొక వ్యక్తి పొదలలో తప్పించుకొని పారిపోయాడు. అంతట మా ఆధీనంలో ఉన్న వ్యక్తిని విచారించగా అతను బుద్ధి పూర్వకంగా ఈ విధంగా చెప్పినాడు ఇప్పటికీ మూడు నెలల కిందట అంబకపల్లి గ్రామంలోని గంగమ్మ దేవాలయంలో తన ఫ్రెండ్ తో కలిసి హుండీ దొంగతనం చేసినట్లు మరియు ఇప్పటికీ రెండు నెలల కిందట సిద్ధవటం మండలంలో గంగమ్మ దేవాలయంలలో హుండీ దొంగతనం చేసినట్లు ఇప్పుడు పోలీసు వారు అయిన మీరు నన్ను చూసి పట్టుకుంటారని భయపడి పారిపోతుండగా మీరు వెంబడించి పట్టుకున్నారు అని చెప్పినాడు. అంతట సదరు వ్యక్తిని శోదా చేయగా అతని వద్ద నుండి అంబకపల్లి గ్రామంలో హుండీ దొంగతనం




చేసిన 35000/–వేల రూపాయలు డబ్బు,మరియు సిద్ధవటం మండలంలో గంగమ్మ దేవాలయంలో హుండీ దొంగతనం చేసిన 4200/–రూపాయలు డబ్బు స్వాధీనం చేసుకొని సదరు ముద్దాయి నీ రిమాండ్ కు తరలించడమైనదని పులివెందుల రూరల్ సీఐ బాల మద్దిలేటి మరియు లింగాల ఎస్ఐ రవికుమార్ తెలిపారు.

## ఆరాధ్యుడు,దయామయుడు, కరుణామయుడు యేసు క్రీస్తు



**రాయచోటి , మేజర్ న్యూస్:** సుమారు 2000 ఏళ్ల క్రితం రూమ్ సామ్రాజ్యంలో జన్మించి యేసు క్రీస్తు ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది కి ఆరాధ్యుడు, దయామయుడు, కరుణామయుడుగా క్రైస్తవులతో ఆరాధనలు అందుకుంటున్నాడని మాజీ రాజ్యసభ సభ్యుడు, పిసిసి రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ తులసి రెడ్డి అన్నారు. బుధవారం నియోజకవర్గ కేంద్రమైన కోడూరు కాంగ్రెస్ పార్టీ మహిళా మణులు గోసాల దేవి, లీల శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు సందర్భంగా వారు వేరువేరుగా ఏర్పాటు చేసిన స్థానిక రెండు చర్చిలలో ప్రత్యేక ఆహ్వానితులు అన్నమయ్య, కడప డిసిసి అధ్యక్షులు షేక్ అల్లాబకష్, శ్రీనివాసులు, చర్చి ఫాదర్ లు, పాస్టర్ల తో కలిసి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ ఎన్ తులసి రెడ్డి కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుని ఆనందంగా సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ క్రిస్మస్ యేసుక్రీస్తు జనానికి గుర్తుగా ప్రపంచవ్యాప్తంగా వందల కోట్ల మంది ప్రజలు జరుపుకునే మతపరమైన సాంస్కృతిక పండగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సింగం రామకృష్ణారెడ్డి, సన్నం శివకృష్ణ రాజబోయిన శ్రీకాంత్, సిగమాల రమేష్, కోటేశ్వరమ్మ, ఉప్పుటూరి ఆదిలక్ష్మి, బ్రహ్మయ్య సుధాకర్ రవి తదితరులు పాల్గొన్నారు.




# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
**మైదుకూరు నియోజకవర్గంలో**
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
**రాయచోటిలో**
రాయచోటి క్రైం, సంబేపల్లి
**పీలేరు నియోజకవర్గంలో**
గుర్రంకొండ
**రాజంపేట నియోజకవర్గంలో**
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి రూరల్, అర్బన్
**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
పిటియం,
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య
యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్
సెల్ :
80740 10854
98854 04140
76720 42522


## గీతా జయంతి

**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్‌న్యూస్ :** శ్రీ కైవల్య సత్సంగ్ వ్యవస్థాపకులు కైవల్య తీర్థ స్వామి వారి అధ్వర్యంలో లైట్ పాలెం సెంటర్ లోని ఎంవిఎస్ ధ్యానమందిరం నందు నేటి నుండి మూడు రోజుల పాటు శ్రీ గీతా జయంతి కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని శ్రీ కైవల్య సత్సంగ్ శిష్య బృందము ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుండి 1 గంట వరకు, తిరిగి సాయంత్రం 5 నుండి 8 వరకుభగవద్గీత పారాయణము, విష్ణు సహస్ర నామ స్తోత్ర పారాయణము, కైవల్య తీర్థ స్వామి, మరియు మాతృశ్రీ జ్ఞానేశ్వరమ్మ ,శి ష్యుల ఉపన్యాసాలు వరుసగా ఉంటాయని వివరించారు. ఎమ్మిగనూర్, ఆధోని, నంద్యాల, కర్నూల్,సూరత్ నుండి శిష్య బృందము పాల్గొంటారని తెలిపారు.


సూర్య
పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.
అభిప్రాయాలు పంపదలిస్తే...
ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి


## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు : జగనన్న విదేశీ విద్యా దీవెన తోడ్పాటు



**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న విదేశీ విద్యా దీవెన తోడ్పాటు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఒక వరమని జిల్లా కలెక్టర్ గిరిషా పి.ఎస్ తెలిపారు. బుధవారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి 2023-24సంవ త్సరానికి "జగనన్న విదేశీ విద్యా దీవెన" "జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం" పథకాల ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి వర్చువల్ విధానంలో లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అన్న మయ్య జిల్లాలో "జగనన్న విదేశీ విద్యా దీవెన" పథకం క్రింద 10మంది విద్యార్థులకు రూ. 92.21 లక్షలు మరియు "జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం" క్రింద 6 మంది విద్యార్థులు రూ. 6.50 లక్షలు లబ్ది పొందడం జరిగింది. అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్, జేసి ఫర్మన్ అహ్మద్ ఖాన్ లు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చదవగలిగే ప్రతిభ ఉండి కూడా పేదరికం కారణంగా ఆర్థిక పరిస్థితులు అనుకూలించక విదేశి విద్యా సంస్థల్లో చదువుకోవాలన్న కోరిక ఉన్న వారికి జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం బాసటగా నిలబడుతూ వారి విదేశీ విద్యకయ్యే పూర్తి ఫీజును రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోందన్నారు. అలాగే యూపీఎస్సీ నిర్వహించే అత్యున్నత సివిల్ సర్వీస్ లలో ఆంధ్రప్రదేశ్ యొక్క ప్రాతినిధ్యం పెంచేందుకు సామాజికంగా,విద్యాపరంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల అభ్యర్థులకు జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహక పథకం ద్వారా రూ. ఒక లక్ష మరియు రూ.50 వేలు చొప్పున ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోంది. విద్యార్థులందరూ ఈ పథకాలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తును బంగారుమయం చేసుకోవాలి. విదేశీ విద్య ద్వారా లేదా సివిల్ సర్వీస్ ద్వారా ఉన్నత స్థానాలకు చేరుకున్న పిదప మన రాష్ట్రాన్ని గుర్తుంచుకొని ఏదో ఒక విధంగా తిరిగి రాష్ట్రానికి మంచి చేయాలనే సంకల్పం కలిగి ఉండాలన్నారు. ఉన్నతమైన చదువులు చదివేం దుకు రాష్ట్ర ప్రభుత్వం పేదవారికి ఎప్పుడూ తోడుగా ఉంటుందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యారంగంలో అనేక విప్లవాత్మకమైన మార్పులను తీసుకొచ్చారు. అమ్మఒడి, జగనన్న విద్యా కానుక, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన తదితర పథకాలను అమలు చేస్తున్నారు. నాడు-నేడు కింద ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలనే మార్చేశారు. పేద విద్యార్థులకు మంచి విద్యను అందించాలనే ఉద్దేశంతో ఇంగ్లిషు మీడియంతో పాటు విద్యార్థులకు బై జూస్ ద్వారా భోధన, ట్యాబ్ లను విద్యార్థులకు ఉచితంగా పంపిణి చేయడం జరిగింది. జీవితంలో ఉన్నత స్థాయికి వెళ్ళాలంటే విద్యతోనే సాధ్యం. దీనిని దృష్టిలో ఉంచుకొని పోటీ ప్రపంచంలో ఎదిగేందుకు ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకుని యువత ముందుకు వెళ్లాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం "జగనన్న విదేశీ విద్యా దీవెన" పథకం క్రింద 10మంది విద్యా ర్థులకు రూ. 92.21 లక్షలు మరియు "జగనన్న సివిల్ సర్వీసెస్ప్రోత్సాహకం" క్రింద 6 మంది విద్యార్థులకు రూ. 6.50 లక్షల మెగా చెక్కులను విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు కలెక్టర్ మరియు జేసి అంద జేశారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమశాఖ డీడీ జాకీర్‌హుస్సేన్, బీసీ సంక్షేమశాఖ అధికారి సందప్ప,వివిధసంక్షేమశాఖల అధికారులు, విద్యా ర్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ విద్యా విధానానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

జిల్లా విద్యాశాఖ అధికారి, ఎద్దుల రాఘవరెడ్డి, సమగ్ర శిక్ష పథక అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ ప్రభాకర్ రెడ్డి



**కడప బ్యూరో మేజర్‌న్యూస్ :** డిజిటల్ విద్యా విధానానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యమిస్తున్నది అని జిల్లా విద్యాశాఖ అధికారి ఎద్దుల రాఘవరెడ్డి, సమగ్ర శిక్ష పథక అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కడప నగరంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని సభా భవనం నందు జిల్లాలోని సమగ్ర శిక్ష ఉద్యోగులు కంప్యూటర్ ఆపరేటర్, ఎమ్ఐ సి కోఆర్డినేటర్లు, మండల్ లెవెల్ అకౌంట్టెంట్లు,సిఆర్పిలుకు విద్యాశాఖ కార్యక్రమాల పైన ఒకరోజు ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు గతంలో ఎవరు చేయని విధంగా డిజిటల్ విద్యా విధానం ద్వారా బోధన అభ్యసన జరుగుతుందని గుర్తు చేశారు.. విద్యార్థులకు బైజుస్ కంటెంట్ తో కూడిన ట్యాబులు అదే విధంగా తరగతి గదిలో బోధించడానికి ఇంటర్ ఆక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్, స్మార్ట్ టీవీ లు ద్వారా బోధనా అభ్యసన జరుగుతుంది అని పేర్కొన్నారు. పాఠశాలకు మౌలిక వసతులకల్పన లో భాగంగా మనబడి నాడు నేడు కార్యక్రమం ద్వారా మూడు దశలలో పది రకాల పనుల ద్వారా త్రాగునీరు, టాయిలెట్స్ ప్రహరీ గోడ, గ్రీనరీ, వంటి వసతులను అన్ని రకాల ప్రభుత్వ పాఠశాలలకు సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దడం చేయడం జరిగిందని పేర్కొన్నారు. విద్యార్థుల శ్రేయస్సు లక్ష్యంగా జగనన్న విద్యా కానుక ద్వారా విద్యార్థులకు 9 రకాల(బుక్స్, యూనిఫాము, షూస్) వంటి వాటి వస్తువులు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు... జగనన్న గోరుముద్ద ద్వారా విద్యార్థులకు రాగి జావా, చిక్కి, ఈజిజి పౌష్టిక ఆహారం అందించడం అందించడం జరుగుతుందన్నారు.. అమ్మఒడి ద్వారా ఆర్థికంగా తల్లిదండ్రులు విద్యార్థులందరూ చదివించేందుకు అర్హత గల ప్రతి తల్లికి అందించడం జరుగుతుందన్నారు. డిసెంబర్ 21న రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత పాఠశాలలో చదువుతున్న 8వ తరగతి విద్యార్థులకు ట్యాబులు పంపిణీ జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు.. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చేయవలసిన పనులను క్లుప్తంగా వివరించడం జరిగింది. మండల వనరుల కేంద్ర సిబ్బంది అందరూ సమన్వయంతో జిల్లా కార్యాలయం నుంచి వచ్చిన పనులను వెనువెంటనే పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు, సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు, జిల్లా విద్యాశాఖ సెక్టార్ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటు కోసం అవిశ్రాంత పోరాటం

## రానున్న రోజుల్లో కుల,ప్రజా సంఘాలు ఏకమై మదనపల్లెను దిగ్బంధనం చేస్తాం - బీసీహెచ్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు బోడెం రాజశేఖర్ స్పష్టం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లెలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటుకు అనుమతి ఇవ్వకపోవడం బీసీలను అవమానించడమేనని బీసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బోడెం రాజశేఖర్ అన్నారు.బుధవారం మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటుకు ప్రభుత్వం వెంటనే స్పందించి అనుమతులు మంజూరు చేయడంతో పాటు స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేస్తూ స్థానిక వాల్మీకి సర్కిల్ నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు నిరసన ప్రదర్శనగా వెళ్లి,జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించి అనంతరం ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బోడెం రాజశేఖర్ మాట్లాడుతూ మదనపల్లి పట్టణంలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటు చేయడానికి గడిచిన ఏడు సంవత్సరాలుగా నిరీక్షణ చేస్తున్న పాలకులు గానీ,అధికారులు గానీ స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.నియోజక వర్గంలో 1.65 లక్షలకు పైగా బీసీ ఓటర్లు వున్నారని గుర్తు చేశారు.కాగా ఇదే పట్టణంలో బలిజ సామాజిక వర్గానికి చెందిన రెండు విగ్రహాలు ఏర్పాటు చేయడానికి అనుమతి ఇవ్వడం సంతోషంగా వున్నా,పూలే విగ్రహం ఏర్పాటు చేయడానికి అదే విధంగా ఎందుకు అనుమతి ఇవ్వడం లేదని నిలదీశారు.ఈ విషయంపై రానున్న రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా వున్న కుల,ప్రజా సంఘాలను ఏకం చేసుకొని మదనపల్లెను దిగ్బంధనం చేస్తామని హెచ్చరించారు.అలాగే మదనపల్లి పట్టణం రామారావు కాలనీ 102 సర్వే నెంబరులో బాధితులను బెదిరిస్తూ దండయాత్ర చేస్తున్నారని, రేగడ పల్లి గ్రామానికి చెందిన రైతుల భూములను లాక్కొనే ప్రయత్నం ప్రభుత్వ అధికారులు చేస్తున్నారని,రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేటాయించిన ప్రభుత్వ స్థలాలను కబ్జా చేయడానికి మహిళలను వదల కుండా వేధిస్తున్నారని ధ్వజమెత్తారు. కబ్జాదారుల ఆగడాలను ప్రభుత్వం నియంత్రించాలని డిమాండ్ చేశారు.అలాగే ప్రజా సమస్యలను పరిష్కారం చేస్తూ మహాత్మా పూలే విగ్రహం ఏర్పాటు చేయడానికి స్థలం కేటాయిస్తూ,అనుమతులు ఇవ్వాలని ఆర్డీఓకు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీసీ హక్కులపోరాటసమితి నాయకులు సి.రామ లింగయ్య,వై.వి.శేఖర్‌నాయుడు,నాగినేనిగోవిందు, మక్కినేని వేణుగోపాల్,రాయలసీమ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకలవిజయ్‌మోహన్,ఏ.రెడ్డప్ప, బండి రామచంద్ర, కమ్మలూరి అమానుల్లా, రామ కృష్ణ,బాల సుబ్రమణ్యం,గుంపు వెంకటేష్,గాదం నారాయణస్వామి, శ్రీనివాసులు, లక్ష్మన్న, రాజగోపాల్, రమణ, సూరి,హరీష్,కరామత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు శుభాకాంక్షల వెల్లువ



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి జన్మదిన సందర్భంగా బుధవారం పలు వురు వైసీపీ నాయకులు ఆయన నివాసం లో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు మండలా ధ్యక్షుడు శేఖర్ యాదవ్,వైఎస్ఆర్సిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డినరసింహారెడ్డి, జిల్లా జెసిఎస్ కోఆర్డినేటర్ కల్లూరు నాగేంద్ర రెడ్డి, రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటీ బోర్డు నెంబర్ కాకర్ల నాగ శేషారెడ్డి, కౌన్సిలర్ వరికూటి ఓబుల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ సౌరి సుభాష్ రెడ్డి, రాష్ట్ర డైరెక్టర్లు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమ్మెకు మద్దతు తెలిపిన కమలమ్మ

## -జగన్మోహన్ రెడ్డి జీతాలు పెంచుతారా లేక బిక్షాటన చేయమంటారా - సిఐటియు



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్లలోని తాసిల్దార్ కార్యాలయం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు యన్ భైరవ ప్రసాద్ అధ్యక్షతన జరుగుతున్న ఏపీ అంగన్వాడి వర్కర్లు..హెల్పర్లు మినీ అంగన్వాడీ వర్కర్ల సమ్మె తోమ్మిదో రోజుకు చేరింది. ఈ కార్యక్రమాని మాజీ ఎమ్మెల్యే కమలమ్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా మాజీ శాసన సభ్యురాలు కమలమ్మ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యన్ భైరవప్రసాదు లు ఇరువురు మాట్లా డుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం దుర్మార్గంగా పరిపాలిస్తా వుందని తొమ్మిదవ రోజులుగా అంగన్వాడీ కార్య కర్తలు సెంటర్లు మూసేసి రోడ్డుపైకి వచ్చి జీతాలు కోసం సమ్మె చేస్తా ఉంటే ఈ ప్రభుత్వమునకు చీమకుట్టినట్టు కూడా లేదని,1975 లో ఐసిడిఎస్ ను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది అని అన్నారు. దేశవ్యాప్తంగా అంగన్వాడీలు వారి సెం టర్లలో తల్లి పాత్రగా పోషించడం జరుగుతుందన్నారు.జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో కల్పితమైన చైర్మన్లు, డైరెక్టర్లు నియమించి లక్షల రూపాయాలు జీతాలు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అంగన్వాడీల పట్ల కపట ప్రేమ చూపించి ఓట్లు వేయించుకొని గద్దెనెక్కినారని, ప్రస్తుతం అంగన్వాడీలు జీతాలు పెంచమని అడిగితే ఏమాత్రం పెంచకుండా దోబూచులాడుతూ వెనక్కి పంపడం సబబు కాదన్నారు. ప్రభుత్వం వెంటనే అంగన్వాడీ వర్కర్లని చర్చలకు పిలిపించి వాళ్ళ న్యాయమైన కోరికలను తీర్చాలని వారన్నారు. తెలుగు తెలంగాన రాష్ట్రం అంగన్వాడీ వర్కర్లకు 18000వేలు రూపా యలు జీతాలు పెంచారన్నారు. జగన్ మోహన్ రెడ్డి జీతాలు పెంచుతావా... బిక్షాటనచెయ్య మం టావా...అనే నినాదంతో పోరుమామిళ్ళల్లో పురవీధులల్లోప్రభుత్వ మెండి వైఖరినసించాలనీ అంగన్వాడీలు బిక్షాటన చేయడం జరిగిందిఅన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ , జిల్లా కమిటీ సభ్యురాలు ఓబులాపురం విజయమ్మ అంగన్వాడి ప్రాజెక్టు కార్యదర్శి మేరీ వినోదా, దస్తగిరిమ్మ రేణుక విజయమ్మ జ్యోతిమ్మ రమాదేవి శ్రీదేవి లక్ష్మీదేవి 200మంది అంగన్వాడి వర్కర్లు హెల్పర్లు మినీ అంగన్వాడి వర్కర్లు సిఐటియు చిన్నయ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభాగ్యులైన వికలాంగులకు చేయూతనిచ్చి ఇళ్ల స్థలాలు ఏర్పాటు చేయాలి : సీపీఐ డిమాండ్

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలోని దాదాపు 2000 మంది పైబడి విభిన్న ప్రతిభావంతులు ఉన్నారని వారికి ఇళ్ల స్థలాలు కేటాయించి 5 లక్షల రూపాయలతో పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. బుధవారం సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో బద్వేల్ పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయం పక్కనే ఉన్నటువంటి సర్వేనెంబర్ 941లో 7ఏకరాల ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ బద్వేల్ పట్టణ కార్యదర్శి పెద్దుల్లపల్లి బాలు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా వికలాంగుల కాలనీ ఏర్పాటు చేయాలని అధికారులు చుట్టూ తిరిగినప్పటికీ అధికారులు స్పందించలేదని ఆయన అన్నారు వికలాంగులు నడవలేని స్థితిలో కళ్ళు లేని స్థితిలో చూడలేక నడవలేక కొండలు గుట్టలు తిప్పలు ఎక్కలేని పరిస్థితులు వారిలో చూస్తున్నామని రోడ్డు మార్గాన ఉన్నటువంటి ప్రభుత్వ స్థలంలో వారికి ఇంటి స్థలాలు కేటాయించాలని వారి యొక్క ఆర్థిక స్థితిగతులను అధికారులు దృష్టిలో ఉంచుకొని వారికి మూడు సెంట్ల ఇంటి స్థలాన్ని ఏర్పాటు చేసి పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు లేని పక్షంలో బద్వేల్ పట్టణంలో ఉన్నటువంటి వికలాం గులతో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భూ పోరాటం చేసి వారికి ఇళ్ల స్థలాలు పంచుతామని అధికారులను ప్రజాప్రతినిధులను ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు పి వెంకటరమణ ఏరియా కార్యవర్గ సభ్యులు పీవీ రమణ జి ఎల్ నరసింహ ఈ నాగేష్ పట్టణ నాయకులు మునిరత్నం సలోమి ఖాజాబీ ఓబులమ్మ వికలాంగుల నాయకులు కదిరుల్ల ఖాదర్ బాషా ప్రసన్నకుమార్ కేశవ మాబు జగన్ తదితరులు పాల్గొన్నారు.



# గాంధీజీకి వినతి




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** సిఐటియు ఏఐటీయూసీ మరియు అర్బన్ సెంటర్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగన్వాడీల సమ్మె బుధవారం 9 రోజు చేరుకుంది. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయం నుంచి టిబి రోడ్డు మీదుగా గాంధీ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి అక్కడ నుంచి హొమస్ పేట సుధా టాకీస్ రాజీవ్ సర్కిల్ మీదుగా తహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. సమ్మెను ఉద్దేశించి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి నాగ సుబ్బారెడ్డి సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడి సమస్యలు పరిష్కరించకుండా మొండి వైఖరి అనుసరించడం మంచి పద్ధతి కాదని ఎన్నికల ముందు అధికారం కోసం అనేక రకాల అబద్ధాలు చెప్పి అంగన్వాడి వర్కర్లను పర్మినెంట్ చేస్తానన్నావు 26000 వేతనాలు ఇస్తానన్నావు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పిస్తానని చెప్పి ఈరోజు మాట మార్చి మెడమతిప్పి అంగన్వాడీలకు మొఖం చూపించకుండా రూమ్‌లోకూర్చుని బయటికి రావడం లేదు 9 రోజుల నుంచి మహిళలు రోడ్లెక్కి ఆందోళన చేస్తుంటే వారి సెంటర్ల కెళ్ళి వాలంటీర్లతో సచివాలయ సిబ్బందితో సెంటర్లు తాళాలు పగలగొట్టి సెంటర్లు నడుపుతామని చెప్పడం సిగ్గుచేటన్నారు. సాయంత్రం నాలుగు గంటల వరకు ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఏఐటిసి నాయకులు విజయమ్మ ఎ ఐ టి సి రాష్ట్ర నాయకులు మంజుల అంగన్వాడీలకు మద్దతుగా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి ముంతాజ్ బేగం ప్రొద్దుటూరు మహిళా సంఘం కార్యదర్శి వెంకటసుబ్బమ్మ రాములమ్మ టిడిపి నాయకులు మౌనిక హరిత మద్దతు తెలిపారు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి ఈశ్వరయ్య అంగన్వాడీ కార్యదర్శి సుబ్బలక్ష్మి నాగలక్ష్మి రాజి నిర్మల సునీత పద్మ అంగన్వాడీ వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహిళ మెడలో గొలుసు చోరీ



**మదనపల్లి క్రైమ్‌మేజర్‌న్యూస్ :** పాల డిపో వద్ద ఒంటరిగా ఉన్న మూగ మహిళ మెడలో గుర్తు తెలియని యువకుడు బంగారు గొలుసు చోరీచేసిన సంఘటన బుధవారం సాయంత్రం మదనపల్లిలో జరిగింది. ఇందుకు సంబంధించి టూ టౌన్ ఎస్ఐ సి వెంకట సుబ్బయ్య కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. పట్టణంలోని నిమ్మనపల్లి సర్కిల్ వద్ద పాల డిపో నిర్వహిస్తున్న మూగ మహిళ లక్ష్మీదేవి (75) సాయంత్రం ఒంటరిగా పాలను కొనుగోలు చేస్తున్నాడని గుర్తించిన గుర్తుతెలియని యువకుడు లక్ష్మీదేవి మెడలో బంగారు గొలుసు లాక్కుని పరారయ్యాడు. బాధితురాలు కేకలు వేస్తున్న స్థానికులు ఎవరు స్పందించకపోవడంతో నిందితుడు తప్పించుకున్నాడు. బంగారు గొలుసు చోరీ స్థానికంగా ఉన్న ఇంతే సీసీ కెమెరాలు నమోదు కావడంతో ఆ దిశగా 2 టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి నిందితుని కోసం తీవ్రంగా గాలిస్తున్నారు. త్వరలోనే దొంగను పట్టుకుంటామని ఎస్సై వెంకటసుబ్బయ్య తెలిపారు

# వృద్ధాశ్రమంలో అన్నదానం

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి జన్మదినం సందర్భంగా బుధవారం బీ.సీ కార్పొరేషన్ డైరెక్టర్ల ఆధ్వర్యంలో విజయేశ్వరి వృద్ధాశ్రమం నందు ఎమ్మెల్యే కేక్ కట్ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ రాగా నరసింహులు, తోగటవీర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ రవి, ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ మురళీధర్, పూసల కార్పొరేషన్ డైరెక్టర్ పూసల వెంకటరమణ, ఆర్య కటిక కార్పొరేషన్ డైరెక్టర్ ఉమామహేశ్వరి, నాయకులు పాల్గొన్నారు.



# నేడు మల్లెల ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీఎం జగన్ జన్మదిన వేడుకలు

– విజయవంతం చేయాలని ఫౌండేషన్ సభ్యులు పిలుపు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మల్లెల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు నేడు అనగా (గురువారం) స్థానిక మిషన్ కాంపౌండ్ గ్రౌండ్ నందు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు ఫౌండేషన్ సభ్యులు,ఆటో యూనియన్ నాయకులు పేర్కొన్నారు.మల్లెల ఫౌండేషన్ వ్యవ స్థాపక అధ్యక్షులుమల్లెల పవన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగే ఈ జన్మదిన వేడుకల్లో భాగంగా ఆటో డ్రైవర్లకు యూనిఫాంతోపాటు వారి కుటుంబ సభ్యులకు చీరలు పంపిణీ చేయడం జరుగు తుందన్నారు.ఈ కార్యక్రమానికి జగన్ మోహన్ రెడ్డి అభిమానులు, పార్టీలకు అతీతంగా ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు.గత పది సంవత్స రాలుగా మదన పల్లి నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నమల్లెల పవన్ కుమార్ రెడ్డికి అందరూ ఆశీస్సులు అందిం చాలనిమల్లెల ఫౌండేషన్ ప్రతినిధి పతి పిలుపు నిచ్చారు. అదేవిధంగా మధ్యాహ్నం రెండు గంటలకుపెద్దఎత్తున అన్నదాన కార్యక్ర మం నిర్వహిస్తున్నా మన్నారు.నరేంద్ర రెడ్డి, నాగ రాజు, జ్యోతివరప్రసాద్, సలీం, బావ జాన్, సుధాకర్‌రెడ్డి, నరసింహ,గోరు,ప్రసాద్ నా యక్, అహ్మద్ ఖాన్,రాజన్న,రెడ్డి,కొటికిశేఖర పెద్ద సంఖ్యలో ఆటోడ్రైవర్లఅసోసియేషన్‌సభ్యులు పాల్గొన్నారు.

## బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడుగా బొర్రా రామాంజనేయులు



**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్ న్యూస్ :** కడప జిల్లా బిసి సంక్షేమ సంఘం భవనం యందు బుధవారం కడప జిల్లా బీసీ సంక్షేమ సంఘం పార్లమెంటు అధ్యక్షునిగా బుర్ర రామాంజ నేయులుఎన్ను కున్నారు.. ఈ కార్యక్రమములో జిల్లా అధ్యక్షులు బత్తల లింగమూర్తి బీసీ నాయకులు, జీసీ పుల్లయ్య ,సుద్దాలదిన్నె దస్తగిరి, సాగిలివెంకటస్వామి, బి.నాగ భూషణ మాచారి,మల్లెలబాస్కర్, సుధీర్ నాథ్(బాంబే), జాతీయ ప్రచారకర్త, పాల్గొన్నారు.

# బి.కొత్తకోట పరిధిలో ప్రభుత్వం గార్మెంట్స్ ను ఏర్పాటు చేయాలి




**బి.కొత్తకోట, మేజర్‌న్యూస్ :** బి కొత్తకోట మండలంలో టైలరింగ్ కార్మికుల ఉపాధి కోసం ప్రభుత్వ గార్మెంట్స్ ను ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ తంబళ్లపల్లె ఏరియా కమిటి గౌరవాధ్యక్షులు ఎస్.మనోహర్ రెడ్డి ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘం అయిన బి.కొత్తకోట ఏరియా టైలరింగ్ వర్కర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం, బుధవారం ఉదయం స్థానిక పోకనాటి వీధిలోని యూనియన్ కార్యాలయంలో గౌరవ అధ్యక్షుడు వి.లక్ష్మన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన యస్.మనోహర్ రెడ్డి మాట్లాడుతూ బి.కొత్తకోట ఏరియాలో వేలాదిమంది మహిళలు,పురుషులు టైలరింగ్ పనిచేసుకుంటూ, చాలీచాలని ఆదాయంతో కుటుంబాలను పోషించుకోలేక, పిల్లలను చదివించుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,మార్కెట్లోకి వచ్చిన రెడీమేడ్ దుస్తుల వల్ల దర్జీల ఉపాధి దెబ్బతినిందని,ఇలాంటి పరిస్థితుల్లో ఈ ప్రాంతంలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి, రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ప్రత్యేక చొరవ చూపి,ప్రభుత్వ రంగంలో గార్మెంట్స్‌ను ఏర్పాటు చేసి కార్మికులకు ఉపాధి కల్పించి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. టైలరింగ్ పనిచేసే కార్మికులు శ్వాసకోశ, వెన్నునొప్పి,కంటి చూపును కోల్పో వడం తదితర వ్యాధులతో బాధపడుతున్నారని, ఇటీవల దర్జీలకు చేయూత నిచ్చేకార్యక్రమంలోఅర్హులైనకార్మికులకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం, అసలైన నిరుపేద టైలర్లకు అందలేదని విమర్శించారు. దర్జీలకు సంక్షేమ చట్టం తీసుకురావాలని,నిరుపేద దర్జీ లందరికీ కుట్టుమిషన్లు ఇతర సామాగ్రిని వివక్షలేకుండాపంపిణీచేయాలనిడిమాండ్‌చేశారు. ఈ సమావేశంలో ఏఐట యూసీమండలకార్యదర్శిఎస్.తంబయ్యశెట్టి,యూనియన్‌నాయకులు ఆజాద్ బాషా,వి.ఇమాంసాబ్,వి.రాము,బి.రంగనాథ్,డి.రమణ,డి.శ్రీనివాసులు, హరి కృష్ణనాయుడు,కే.హరి,ఎం.రమణ,జీ.ఖాదర్‌బాషా,సీ.శ్రావణి, వై. అరుణ, కే. నీలావతి,వి.రవనమ్మ,ఎం.రత్నమ్మ,అధికసంఖ్యలోదర్జీకార్మికులు పాల్గొన్నారు

# వైసిపి ప్రభుత్వం రోడ్డున పడే రోజులు దగ్గరలోనే ఉన్నాయి

– సిపిఎంజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివకుమార్ హెచ్చరిక – మైదుకూరులోఅంగన్వాడీ కార్యకర్తల భిక్షాటన

– అంగన్వాడీలను రోడ్డుమీదికి రప్పించిన జగన్మోహన్ రెడ్డి అధికారం కోల్పోయి రోడ్డున పడక తప్పదు



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తలు చేస్తున్న సమ్మెలో భాగంగా అంగన్వాడీలు బుధవారం మైదుకూరు పట్టణంలో బిక్షాటన చేశారు. 9 రోజుల నుంచి అంగన్వాడీలు తమ సమస్యలు పరిష్కరించాలని స్థానిక ఐసిడిఎస్, సిడిపివో కార్యాలయం వద్ద సమ్మె చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం అంగన్వాడీ కార్యకర్తలు ఐసిడిఎస్ కార్యాలయం వద్ద నుంచి పట్టణంలో ర్యాలీగా వెళ్లి బిక్షాటన నిర్వహించారు. దుకాణాల వద్దకు వెళ్లి ప్రభుత్వం జీతాలు పెంచలేదని, కాబట్టి భిక్షం వేయాలని అంగన్వాడీలు బిక్షాటన చేశారు. ఈ సందర్భంగ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి జి.శివకుమార్ మాట్లాడుతూ 9 రోజులుగా సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోక పోవడం సిగ్గుచేటన్నారు అంగన్వాడి. కార్యకర్తలు అరకొర జీతాలతో కుటుంబాలను పోషించుకోలేక అవస్థలు పడుతున్నారని.సమ్మె విచ్ఛిన్నం చేయడానికి సచివాలయ సిబ్బందితో అంగన్వాడి కేంద్రాలను తెరిపించిన జగన్ ప్రభుత్వం,మున్సిపల్ కార్మికులు సమ్మెలోకి వెళ్తే. ఎవరి ద్వారా రోడ్లు ఉడిపిస్తారని మురుగునీటి గుంతలు ఎవరితో క్లీన్ చేయిస్తారని వారు ప్రశ్నించారు, ఎమ్మెల్యేలకు ఎంపీలకు అనేకమార్లు జీతాలు పెంచుకున్న ప్రభుత్వం అంగన్వాడీలు జీతాలు పెంచమంటే ఇచ్చే జీతం సరిపోదా అని ప్రశ్నించడం దుర్మార్గమని వారు దుయ్యబద్దారు, అంగన్వాడీలను రోడ్డుమీదికి రప్పించిన ఈ ప్రభు త్వం అంగన్వాడీల దెబ్బకు రోడ్డున పడేరోజులు దగ్గరలోఉన్నాయనివారు. హెచ్చరించారు.పాదయాత్ర తలోజగన్ రెడ్డి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిఎం జగనన్న అంగన్వాడీ మహిళల పట్ల కనికరం చూపి జీతాలు పెంచడంతో పాటు అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న సమస్యలను పరిష్కరిం చాలని వారు డిమాండ్ చేశారు, కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి శ్రీరాములు మండల కార్యదర్శి షరీఫ్ మండల సభ్యులు, జహంగీర్ భాష, ఎస్ఎఫ్ఐ నాయకుడు రాహుల్, సిఐటియు, ఏఐటియుసి, సభ్యులు భారతి, ధనలక్ష్మి,, చెన్నమ్మ, శోభ, రజియా వెంకటలక్ష్మి లక్ష్మీదేవి రమాదేవి శివలక్ష్మి వెంకటసుబ్బమ్మ జ్యోతి అనూష పెద్ద ఎత్తున అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



# అయ్యప్ప భక్తులకు మెరుగైన భోజనం,వసతులు కల్పిస్తున్నాం

– అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలి

– అయ్యప్ప ఆలయ కమిటీ చైర్మన్ సి.రెడ్డెప్ప రెడ్డి హితవు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సేవలందిస్తున్నామని మదనపల్లె పట్టణంలోని బాల అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ చైర్మన్ రెడ్డెప్పరెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కొందరు తెర వెనుక వ్యక్తులు తనపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు.అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నట్లు దుష్ప్రచారం చేస్తూ,ఆలయ ప్రతిష్ట దిగజారుస్తున్నారని వాపోయారు.నీతి నిజాయితీగా పనిచేస్తూ ఆలయ అభివృద్ధికి నిర్విరామ కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.కానీ కొందరు వ్యక్తులు తనను చూసి ఓర్వలేక వ్యక్తిగత ఆరో పణలు చేస్తూ బురద జల్లుతున్నారని మండిపడ్డారు. అవినీతి, అక్రమాలకు తావు లేకుండా భక్తులకు మెరుగైన సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అయ్యప్ప భక్తులకు నాణ్యమైన భోజనంతోపాటు మెరుగైన వస్తువులు కల్పిస్తున్నామన్నారు.తనపై ఆరోపణలు చేయడం మానుకోండంటూ ఆయన హితవు పలికారు.ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడి కార్యకర్తల విషయంలో మాట మార్చిన ముఖ్యమంత్రి



**దువ్వూరు, మేజర్‌న్యూస్:** మండలం లోని అంగన్వాడి కార్యకర్తల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగన్వాడీల సమ్మె బుధవారం 9 రోజు చేరుకుంది. ఈ సందర్భంగా దువ్వూరు ఎంపీడీవో కార్యాలయం నుంచి వైయస్సార్ సర్కిల్ మీదుగా పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీగా చేరుకున్నారు. సమ్మెను ఉద్దేశించి అంగన్వాడీ కార్యకర్తలు మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడి సమస్యలు పరిష్కరించకుండా మొండి వైఖరి అనుసరించడం మంచి పద్ధతి కాదని ఎన్నికల ముందు అధికారం కోసం అనేక రకాల అబద్ధాలు చెప్పి అంగన్వాడి వర్కర్లను పర్మినెంట్ చేస్తానన్నావు. 26000 వేతనాలు ఇస్తానన్నావు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పిస్తానని చెప్పి, ఇపుడు మాట మార్చి, మెడమతిప్పి అంగన్వాడీలకు మోసం చేసారని అన్నారు. 9 రోజుల నుంచి మహిళలు రోడ్లెక్కి ఆందోళన చేస్తుంటే వారి సెంటర్ల కెళ్ళి వాలంటీర్లతో, సచివాలయ సిబ్బందితో సెంటర్ల తాళాలు పగలగొట్టి సెంటర్లు నడుపుతామని చెప్పడం సిగ్గుచేటన్నారు. సాయంత్రం నాలుగు గంటల వరకు ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

## 220 కెవి విద్యుత్ ప్రమాదపు అంచున రైతులు



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు పట్టణ పరిధిలోని శెట్టి వారి పల్లి పొలం సర్వే నంబర్ 1972,73 రైతుల పొలాల్లో మూడు స్తంభాలు ఒక పక్కకు ఒరిగి పొలం లో రైతులు పంట పెట్టుకునేందుకు ట్రాక్టర్లతో సేద్యం చేసుకోవాలన్న ప్రమాదం జరిగే పరిషతి ఉండి గత సంవత్సరం రోజులుగా రైతులు సోద్ధల కృష్ణయ్య, సోద్దల రమేస్ లు విద్యుత్ అధికారులకు తెలియజేస్తూ ఉన్నా మరమ్మత్తులు చేయకపోవడం చాలా దారుణమని రైతు సేవాసమితి జిల్లా అధ్యక్షుడు ఏవి.రమణ అన్నారు. ఈరోజు రైతు సేవా సమితి మైదుకూరు పట్టణ నాయకులు రామ్మోహన్ పుష్పరాజ్, సుబ్బరాయుడు ,గోపాల్ తదితరులతో కలిసి సమస్య ఉన్న ప్రాంతంలో పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ విద్యుత్ అధికారులకు తెలియజేసిన సంవత్సర కాలంగా అధికారులు నిర్లక్ష్యం వహించడం చూస్తూ ఉంటే రైతులకు ఏం జరుగుతే మాకేంటి అనే నిర్లక్ష్య విధానంతో ఉన్నట్టు ఉందని సమస్యను రెండు మూడు రోజుల లోపల పరిష్కరించకపోతే రైతు సేవాసమితి ఆధ్వర్యంలో విద్యుత్ కార్యాలయం వద్దఆందోళన ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా సమితి నాయకులతోపాటు రైతు సోద్దల రమేష్ కూడా పాల్గొనడం జరిగింది.